ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
గురువారం 12, మార్చి 2026 16 పేజీలు



2వ పేజీలో...

# చత్తీస్‌గఢ్‌లో భారీగా మావోయిస్టుల లొంగుబాటు

సౌత్ బస్తర్ వివిధ కేడర్లకు చెందిన 108 మంది సభ్యులు
అందులో 44 మహిళలు
భారీగా డంపు లభ్యం3.61 కోట్ల నగదు 1.64 కోట్ల విలువైన బంగారం స్వాధీనం..
వివరాలు వెల్లడించిన చత్తీస్‌గఢ్ డిజిపి అరుణ్ దేవ్‌గౌతం

చర్ల, మార్చి 11 (ప్రభాతవార్త)




# దమ్మపేటలో.. దొంగ కూతుళ్లు!

2వ పేజీలో...

## రూ.10 కోట్ల సాగు భూముల దోపిడీకి విఫలయత్నం

తహశీల్దార్ వాణి దెబ్బకు కదులుతున్న కూసాలు
నకిలీ ఫ్యామిటీ సర్టిఫికెట్‌తో చెలరేగిన దొంగలు
భూమార్పిడి నిషేధమని అందులో షరతు ఉన్నది
ఐనా ప్రస్తుత అధికారి ఫైల్ ఎలా పెట్టారు
దొంగ మ్యుటేషన్‌కి ఎకరాకు రూ.లక్ష వసూళ్ళు
ఎప్పుడు కావాలంటే అప్పుడు బదిలీ ఆర్డర్లు
ఎంఆర్‌ఓ కార్యాలయంలో ఓ రాజ్యాంగేతర శక్తి అరాచకాలు
రెవెన్యూలో చక్రం తిప్పుతున్న ఆ వ్యక్తి ఎవరు
మల్లారం భూములపై ఓపక్క రాష్ట్రం అట్టుడుకుతున్నది
ఆర్‌డిఓ వద్ద ఆపేస్తే పవిత్రులైపోయినట్లేనా
ఉన్నతస్థాయి విచారణ జరిపించాలంటూ డిమాండ్లు

అశ్వారావుపేట, ప్రభాతవార్త : కోటాను కోట్ల ఖరీదైన ఏజన్సీ భూముల దొంగ మ్యుటేషన్లకు ప్రధాన వేదికగా పేరుబడ్డ దమ్మపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో మరో భారీ కుంభకోణానికి విఫలయత్నం జరిగినట్లు.. పూర్వపు తహశీల్దార్ కేసోజు వాణి అప్రమత్తత వల్ల రూ.10కోట్ల ఖరీదైన ఆస్తి రక్షింపబడినట్లు ఆధారాలతో సహా వీధినపడింది. మల్లారం రెవెన్యూ పరిధిలో ఈ దారుణానికి స్థానిక రెవెన్యూ సిబ్బందే ఒడిగట్టినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఓపక్క ఇదే గ్రామానికి సంబంధించి.. కొందరు ప్రముఖులు 1/70 సవరణలకు విరుద్ధంగా అత్యంత ఖరీదైన సాగు భూముల్ని చెరపట్టారంటూ రాష్ట్ర వ్యాప్తంగా నానా గొడవ జరుగుతుంటే.,ఇక్కడి రెవెన్యూ కి కనీస భయమైనా లేకుండా పెద్ద కుట్రకు తెరతీయడం నిజంగా సర్కార్ సమర్థతకు సవాల్‌గా తయారైందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

### దోపిడీ ప్లాన్ ఎలా మొదలయింది ?

దమ్మపేట మండలం ముష్టిబండ కి చెందిన ఓ గిరిజనేత రైతు 2005లో మరణించారు. కాగా మల్లారం గ్రామంలో వీరికి సర్వే నెంబర్లు: 30లో 3.15 ఎకరాలు, 31లో 5.28 ఎకరాలు, 32/అ లో 6.11 ఎకరాలు, 32/ఆ లో 7.32 ఎకరాలు, 68/అ/1 లో 0.32 కుంటలు



16 లో..

డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా

# గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల
దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం
వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు
311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు
101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు
యుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులు
దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



2వ పేజీలో...

# ప్రయివేట్ తీరు మారదా..?

మళ్లీ తెర పైకి హాల్ టికెట్ల లొల్లి...
ఫీజులు కడితేనే ఇస్తామని యాజమాన్యాల హుకుం
ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు విద్యార్థులు
తమకు సంబంధం లేదు ఉంటున్న విద్యాధికారులు...
ఫిర్యాదు చేస్తే చూస్తామని సమాధానం..

కొత్తగూడెం, ప్రభాతవార్త: ఎన్నిసార్లు ప్రభుత్వాలు హెచ్చరించిన... అధికారులు ఎన్నిసార్లు మందలించిన ప్రైవేటు యాజమాన్యాల తీరు మారడం లేదు. పదో తరగతి పరీక్షలు సమీపించినప్పుడు హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో ఫీజులు కడితేనే ఇస్తామని హుకుం జారీ చేయడంతో ప్రతి ఏడాది తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళనకు గురికాక తప్పడం లేదు. తమ పిల్లల్ని పరీక్ష రాయించినాక సర్టిఫికెట్లు ఇచ్చే సమయంలోగా ఫీజులు చెల్లిస్తామని వేడుకున్నా కానీ కనికరం చూపించడం లేదంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



2వ పేజీలో...

## కోర్టు తీర్పులకు తాళం.. ఇల్లందులో

# రెవెన్యూ రాజ్యం?

1/70 చట్టం పుస్తకాల్లోనేనా? గిరిజన భూములపై రియల్ మాఫియా పంజా
ఆర్డీవో ఆదేశాలు బుట్టదాఖలు - తహసిల్దార్ మౌనం వెనుక మర్మం ఏమిటి?

ఇల్లందు, ప్రభాతవార్త

# దమ్మపేటలో "దొంగ కూతుళ్ళు" !!

మొదటి పేజీ తరువాయి..

మొత్తం 23.38 ఎకరాల పట్టా భూమి ఉండగా..అసలీ కుటుంబానికి "చెందని" మరో "గిరిజనేతర" కుటుంబ సభ్యులు దీన్ని వక్రమార్గంలో సొంతం చేసుకునేందుకు పావులు కదిపారు. 1/70 అమలులో ఉన్న రెవెన్యూలో గిరిజనేతరుల మధ్యన భూక్రయవిక్రయాలు నిషేధమైనందున, కేవలం కుటుంబ వారసత్వ ఆస్తి మార్పిడిని మాత్రమే అనుమతించే వీలున్నందున.,మరణించిన వ్యక్తి కూతుళ్ళమంటూ ఈ కుటుంబంతో ఏవిధమైన రక్తసంబంధం లేని ఇద్దరు మహిళలు ఇక్కడి కార్యాలయంలో 02.12.2025 తేదీన దొంగ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకున్నారు. మరణించిన వ్యక్తితో ఈ ఇద్దరు గిరిజనేతర మహిళలకు హిందూవారసత్వ చట్టం సూచించిన వారసత్వ బంధాలేమీ లేకపోయినా.,కుమార్తెలంటూ చెలామణి అయ్యారు. ఒకరికి 43, మరొకరికి 44 ఏళ్ళ వయసుగా పొందుపరచబడిన ఈ సర్టిఫికెట్‌ని నిజానికి నాటి ఇంచార్జి తహశీల్దార్ వాణి జారీచేసినప్పటికీ.,అందులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిఫార్స్ ఆధారంగా మాత్రమే తానీ సర్టిఫికెట్ జారీ చేస్తున్నానని స్పష్టంగా చెప్పారు. అదీకాకా ఈ సర్టిఫికెట్‌ని మరణించిన వ్యక్తి తాలూకూ ఏదేని ఆర్థిక అవసరాలకు మాత్రమే వినియోగించాలి తప్ప.,భూములు లేదా కోర్టు వ్యవహారాలకు కాదని స్పష్టమైన షరతు అందులో ఉన్నది. పోతే 02.12.2025 న ఇలా దొంగ సర్టిఫికెట్ పొందడమే ఆలస్యం.,నాల్గు రోజుల వ్యవధిలో అంటే 06.12.2025 తేదీనాడే ఆ 23.38 ఎకరాల ఖరీదైన సాగుభూమిని ఈ దొంగ కుమార్తెలిద్దరూ "సక్సెషన్ మ్యుటేషన్" కింద తమపేర్లతో కంగారు కంగారుగా రాజమార్గంలో పట్టాదారు పాస్‌పుస్తకాలతో పాటు సమస్త రెవెన్యూ హక్కులు పొందేందుకు ఫైళ్లు కదిపారు. నెంబర్ 2500749787 తో వారసత్వ మార్పిడికోసం కుటుంబ జాయింట్ అగ్రిమెంట్ ద్వారా.,మ్యుటేషన్ ప్రక్రియని నేరుగా కొత్తగూడెం ఆర్‌డిఓ కార్యాలయానికే చేర్చారు. ఎందుకంటే ఏజన్సీలో సక్సెషన్లు మునుపటిలా కాకుండా ఇప్పుడు ఆ అధికారం ఆర్‌డిఓ ది కాబట్టి. రెండు నెల్లుగా ఆ కార్యాలయంలో ఈ మ్యుటేషన్ అనుమతి కోసం కసరత్తు జరుగుతున్నది. ఇహనో రేపో ఫైల్ క్లియరైపోతే ఇంకేముంది దొంగల పంట పండిపోతుంది. ఆధారాలుండవు గానీ.,ఎకరాకు రూ.లక్ష లంచం కింద అంగీకారం కుదిరిందంటున్నారు. అంటే రూ.30లక్షలకు పైగా అయ్యవార్ల జేబుల్లోకి వస్తాయన్నమాట. ఇంతలోనే వీళ్ళ కుట్ర భగ్నమైపోయింది. ఇంకొద్దిరోజులాగిఉంటే అనుకున్న పనంతా అయిపోయేది కానీ.,ఎవరైతే 02.12.2025 తేదీన "ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేశారో ఆ తహశీల్దార్ వాణి" కి విషయం తెలిసింది. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తనను నిలువునా మోసం చేశాడని, అతని మాటలు నమ్మి తప్పు చేశానని గ్రహించిన ఆ యువ అధికారి (ఇప్పుడామె ఇల్లందు లో పనిచేస్తున్నారు) నిలువెల్లా వణికిపోతూ మొన్న దమ్మపేట తహశీల్దార్ కార్యాలయానికి పరుగుపరుగున వచ్చారు. ఆ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ రద్దు చేయాలని, తనను వచించారనీ ఆమె పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో కార్యాలయం స్థాణువైపోయింది. ఇంకేముంది ఎక్కడిదొంగలక్కడే గప్‌చుప్.

### తనకు నమ్మకద్రోహం : మాజీ తహశీల్దార్ వాణి

ఈ పర్యవసానంపై అప్పటి తహశీల్దార్ వాణి ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇది చాలా అన్యాయమని, ఒక ఆర్ఐ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఇచ్చే రిపోర్ట్‌ని తహశీల్దార్ సీటులో ఉన్న వారు విశ్వసించి తుది నిర్ణయం తీసుకోవడం ఆనవాయితీ గా వస్తున్నందున తాను ఆ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేశానని, నిజానికి అది దొంగతనమని తనకు తెలిసిన వెంటనే.,పరిగెత్తుకొచ్చి దాన్ని రద్దు చేయాలని ప్రస్తుత తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశానని వివరించారు. తన సర్వీస్‌లో తనకెక్కడా ఏవిధమైన మరకా ఇంతవరకూ లేదనే విషయం డిపార్ట్‌మెంట్‌లో అందరికీ తెలుసునని ఆమె నొచ్చుకున్నారు.

### ఆ ఫేక్ సర్టిఫికెట్ రద్దు చేశాం : తహశీల్దార్ రాం నరేష్

పూర్వపు తహశీల్దార్ వాణి ఫిర్యాదు మేరకు తాము ఈ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ని పరిశీలించగా అది "ఫేక్" అని తేలిపోయిందని, తక్షణం దాన్ని రద్దుచేసి ఇందుకు బాధ్యులైన వారిపై చట్టపర చర్యలకు సిఫార్సు చేశామని తహశీల్దార్ రాంనరేష్ ప్రభాతవార్తకు స్పష్టం చేశారు. అదే సమయంలో ఈ సర్టిఫికెట్ ఆధారంగా మొదలైన 23.38 ఎకరాల మ్యుటేషన్ ప్రక్రియని సయితం రిజెక్ట్ చేశామని వెల్లడించారు.

### మరింత లోతైన అధ్యయనం

సర్టిఫికెట్ అనేది కేవలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భిక్షం ఇచ్చిన ఎంక్వయిరీ రిపోర్ట్ ఆధారంగానే వాణి జారీ చేశారనేది స్పష్టంగా ఉన్నది. మరి ఈయన అంత గుడ్డిగా నివేదిక ఇవ్వడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి ? పైగా కేవలం ఆర్థిక లావాదేవీలకు మాత్రమే ఈ సర్టిఫికెట్‌ని వినియోగించాలని అందులో షరతు ఉన్నా.,దాన్ని పక్కనపెట్టి మ్యుటేషన్ ప్రక్రియకి ఫైల్ ఓపెన్ చేసిందెవరు ? వాణి అడ్డగోలు బదిలీలకూ.,కార్యాలయంలో ఈ అవినీతికీ ఇదే కార్యాలయంలో చొరబడి వ్యవస్థని హైజాక్ చేసి రెవెన్యూని కోతిని ఆడించినట్లు చక్రం తిప్పుతున్నాడనే ఆరోపణలున్న ఈ రాజ్యాంగేతర శక్తి ఎవరు ? అసలీ కుంభకోణం వీధినపడేందుకు సహరించిన కాంగ్రెస్ కుమ్ములాటల నేపథ్యమేమిటి ? అనే అనేక లోగుట్టు అవినీతి వ్యవహారాలకు సంబంధించి ప్రభాతవార్త వద్ద సమస్త ఆధారాలున్నాయి. వీటిని సీరియల్‌గా బయపెట్టడం జరుగుతుంది.

# ప్రయివేట్ తీరు మారదా..?

మొదటి పేజీ తరువాయి..

జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది పరీక్షల సమయం లోనే ఇలా బెదిరి స్తేనైనా ఫీజులు కడతారని అనుకుం టున్నారో ఏమో తెలియదు గానీ ఆయా ప్రైవేట్ యాజమాన్యాలు మితిమీరి అత్యుత్సా హం ప్రదర్శిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు సంబంధిత అధికారుల సంపూర్ణ మద్దతు కూడా ప్రైవేట్ యాజమాన్యాలకు ఉండడంతో ఇలా చెలరేగిపోతున్నారని అధికారుల తీరును ఎండగడుతున్నారు.

### పరీక్షల సమయంలోనే ఫిట్టింగ్..

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రైవేట్ యాజ మాన్యాలు పదో తరగతి పరీక్షలు సమయంలోనే లేనిపోని ఆంక్షలు విధిస్తూ విద్యార్థులను తల్లిదం డ్రులను ఇబ్బందులు చేస్తున్నాయి ఈనెల 14వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయా పాఠశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాల్సి ఉంది అయితే విద్యార్థుల ఫీజు చెల్లింపుల్లో పెండింగ్ ఉంటే వారి హాల్ టికెట్లను తమ వద్ద ఉంచి ఫీజు క్లియర్ చేస్తేనే ఇస్తామని ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారింది. గతంలో కూడా ఇలాంటి సంఘటన జరిగినప్పుడు విద్యాశాఖ అధికారులు స్పందించి ఎలాంటి నిబంధన లేకుం డా విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయాలని ఫీజులు ఏమైనా ఉంటే తర్వాత వసూలు చేసుకో వాలని మందలించినట్లు కూడా తెలుస్తోంది. అయినా కానీ ఈ ఏడాది కూడా మళ్లీ అదే తం తు తెరపైకి వచ్చింది. పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులను తల్లి దండ్రులను ఆం దోళన గురిచేస్తూ పరీక్షల సమ యంలోనే ఇలాం టి ఆంక్షలు వేస్తే ఎలాగైనా ఫీజు లు చెల్లిస్తారని ఉద్దేశంతోనే ఇబ్బందులు గురి చేస్తున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇదేమిటని అడిగితే అధికారుల వింత సమాధానం

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నాయని.. హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో ఆంక్షలు విధిస్తూ ఫీజు చెల్లించడం లేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా చేయడం సరి కాదని.. విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని పరిశీలించాలని కోరగా.. సదర్ అధికారి నుండి వింత సమాధానం రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఫీజులు కట్టలేమని తెలిసినప్పుడు ప్రైవేట్ పాఠశాలల్లో ఎందుకు చేర్పించాలి.. ప్రైవేట్ పాఠశాలలకు పేరెంట్స్ కు ఏమైనా ఉంటే వారు వారు చూసుకుంటారు మేం దానిని పట్టించుకోము. మాకు సంబంధం లేదు అనే ధోరణిలో సమాధానాలు చెప్పడం అందరిని అయోమయానికి గురిచేస్తుంది . ఎవరైనా జిల్లా అధికారి ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని చెప్పడం మానేసి ఎందుకు ప్రైవేట్ స్కూల్లో చేర్పించారు అని వింతగా మాట్లాడడం ఇదే తొలిసారి అంటూ అధికారుల తీరును ఎండబడుతున్నారు.

### రాతపూర్వకంగా ఫిర్యాదు చేయండి: నాగలక్ష్మి ్మ, డిఈఓ

ఎవరైనా ప్రైవేట్ యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో ఇబ్బందుల గురిచేస్తుంటే సదరు తల్లిదండ్రులు మాకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ప్రైవేట్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి హాల్ టికెట్లు నిలిపివేయవద్దని సూచనలు చేశాం.



# చత్తీస్‌గఢ్‌లో భారీగా మావోయిస్టుల లొంగుబాటు

చర్ల, మార్చి 11 (ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్ లోని దండకారణ్యంలో మావోయిస్టు రహిత ప్రాంతంగా మారనుంది.మార్చి 31 నాటి గడువుకు ముందే సాధ్యమయ్యే పరిస్తితులు కనిపిస్తున్నాయి. మావోయిస్టు డంపులో తి 47 ఇన్సాస్ ఎల్ ఎం జి బిజిఎల్ సహ 101 ప్రాణాంత ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.దేశంలో మొదటి సారిగా మావోయిస్టుల భారీ డంప్ ను స్వాధీనం చేసుకోవడంలో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని చత్తీస్‌గఢ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతం అన్నారు.మావోయిస్టుల లొంగుబాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిపిన 26 నెలల్లో ఇప్పటి వరకు 2714 మంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి జనజీవం వైపు అడుగులు వేసారని అన్నారు. బస్తర్ డివిజన్ 2024 నుండి 26 వరకు 2625 మంది పునరావాసం పొందారని తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోని ముఖ్యులైన రాహుల్ ఓయం పాండ్రు కొవ్వాసి జిత్రు ఓయం రాంధర్ ఆలియాస్ బీరు మల్లేస్ వంటి వారు ఉన్నారని పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టిన పునారాస విధానం మావోయిస్టుల అణిచివేతకు చేపట్టిన వివిధ కార్యక్రమాల ద్వారా ఈ పక్రియ వేగవంతం అయ్యిందని ఇప్పటికే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు.ఆదివాసీ గ్రామాల ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని పునర్ఘాటించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిజిపి ( ఇంటిలి జెన్సీ ) వికేకానంద అసిస్టెంట్ డిజిపి శ్రివాంగ్ నాంగ్యాల్ ( బిఎస్ ఎఫ్ ) బస్తర్ ఐజి సుందర్ రాజ్ .పి ఐజిపి బి.ఎస్ ధ్రువ్ బస్తర్ రేంజి పరిధిలోని 7 జిల్లాల ఎస్పీలు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పులకు తాళం.. ఇల్లందులో రెవెన్యూ రాజ్యం?

మొదటి పేజీ తరువాయి..

ఇల్లందు మండలంలో గిరిజన భూముల విషయంలో రెవెన్యూ అధికారుల వ్యవహారశైలి తీవ్ర విమర్శలకు గురవుతోంది. ఉన్నత న్యాయస్థానాలు, ఆర్డీవో కోర్టులు స్పష్టమైన తీర్పులు ఇచ్చినా అమలు మాత్రం జరగకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కిన ఆదివాసీలు తీర్పు వచ్చిన తర్వాత కూడా భూమి దక్కక నిరాశతో ఉన్నారు. చట్టం ఉన్నా అమలు లేకపోతే అది న్యాయవ్యవస్థను అవమానించడమేనని గిరిజన సంఘాలు అంటున్నాయి.

### 1/70 చట్టం ఎక్క? !!

ఏజెన్సీ భూముల్లో అక్రమాలకు రెక్కలుఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూములను రక్షి ంచేందుకు రూపొందించిన 1/70 చట్టం అమలులో ఇల్లందు మండలంలో తీవ్ర నిరక్ష ్యం కనిపిస్తోంది. చట్టం ప్రకారం గిరిజనేతరులు భూములు కొనలేరు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అక్రమ కబ్జాలు, నిర్మాణాలు పెరుగుతున్నాయని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. చట్టం పుస్తకాల్లో మాత్రమే మిగిలిందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆర్డీవో తీర్పు ఉన్నా అమలు లేదు !! తహసిల్దార్ కలం ఎందుకు కదలదు?విజయలక్ష్మి ్మనగర్ సర్వే నెంబర్ 588 భూమిపై కొత్తగూడెం ఆర్డీవో 20 జనవరి 2025న (కేసు నం.02/2020/ల్త్రిదీ) స్పష్టమైన తీర్పు ఇచ్చి ఆ భూమి ఆదివాసీలకే చెందుతుందని ప్రకటించారు. అయినప్పటికీ ఇప్పటివరకు స్వాధీన ప్రక్రియ జరగకపోవడం పెద్ద ప్రశ్నగా మారింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోకపోవడం వెనుక అసలు కారణం ఏమిటన్నది చర్చనీయాంశమైంది.

### రాత్రికి రాత్రే నిర్మాణాలు !!

రెవెన్యూ కళ్లకు కనిపించవా?స్థానికుల ఆరోపణల ప్రకారం గిరిజనేతరులు జేసీబీలతో రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారు. భూమి వివాదం కోర్టులో తీర్పు వచ్చినప్పటికీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని గిరిజన సంఘాలు అంటున్నాయి. రెవెన్యూ యంత్రాంగం ఎందుకు స్పందించడంలేదన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

### పేద గిరిజనుల భూములపై దందా !!

పూనెం అనసూర్య కేసు సంచలనంపూనెం అనసూర్య వంటి నిరుపేద ఆదివాసీల భూములను అక్రమంగా ఆక్రమిస్తున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ అమలు లేకపోవడం వల్ల బాధితులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. అట్రాసిటీ కేసులు ఎందుకు నమోదు కావు? !! అధికారులపై ప్రశ్నల వర్షంగిరిజన భూములను ఆక్రమించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని తీర్పులు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇది చట్టాన్ని బేఖాతరు చేయడమే కాకుండా గిరిజనుల హక్కులను కించపరచడమేనని గిరిజన నాయకులు మండిపడుతున్నారు. 'మా భూమి మాకు దక్కే వరకు పోరాటం ఆగదు' తుడిందెబ్బుదుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొగ్గెల రామస్వామి మాట్లాడుతూ గిరిజన భూములను తిరిగి అప్పగించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. అవసరమైతే ఢిల్లీ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. కోర్టు తీర్పులను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు.తహసిల్దార్ కార్యాలయం ముట్టడికి సిద్ధమైన ఆదివాసీలున్యాయం జరగకపోతే ఇల్లందు తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ఆదివాసీలు సిద్ధమవుతున్నారు. వేల సంఖ్యలో గిరిజనులు తరలివచ్చే అవకాశం ఉందని సమాచారం. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, భూములను తక్షణమే ఆదివాసీలకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చే సూచనలు కనిపిస్తున్నాయి.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ట్రాలీ ఆటో

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

మధిర మార్చి 11 ప్రభాతవార్త

వేగంగా ప్రయాణిస్తూ రోడ్డు పక్కగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న యువతి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు శివారు కోల్డ్ స్టోరేజ్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో దెందుకూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న స్వర్గం శ్రీనివాసరావు కూతురు శరణ్య (22) ద్విచక్ర వాహనంపై దెందుకూరుకు వెళ్తుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. ఉన్నత విద్యను అభ్యసించిన శరణ్య తండ్రిని తీసుకువచ్చేందుకు వెళుతున్న క్రమంలో దురదృష్టవశాత్తు ఈ ప్రమాదం లో మృతి



చెందడం ఆ కుటుంబంలో శోకాన్ని నింపింది. ప్రమాద విషయాలు తెలుసుకున్న పట్టణ సిఐ దోమల రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులు కావడంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారిని ఓదార్చి శరణుకు నివాళులర్పించారు. శరణ్య మృతితో కుటుంబంతో పాటు రామాలయం ఏరియా లో విషాదం అలుముకుంది.




# డ్రైన్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలి

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త



తల్లాడ రింగ్ రోడ్డులోని డ్రైనేజీ మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సూచించారు. బుధవారం పనులు జరుగుతున్న ప్రదేశాన్ని ఆయన పరిశీలించి, తగు సూచనలు చేశారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వతంగా నీరు వెళ్ళే విధంగా చూడాలన్నారు. ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, వార్డు మెంబర్ సరికొండ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# బాణాపురం వద్ద ట్రాక్టర్ ప్రమాదం

## యువకుడు మృతి

ముదిగొండ ప్రభాతవార్త



ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామం సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మల్లన్నపాలెం నుండి గంధ్రాయి గ్రామానికి వెళ్తున్న ట్రాక్టర్ బాణాపురం వద్ద అతి వేగంగా ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న వాహనాల లైట్ల వెలుతురులో రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి పక్కనే ఉన్న పొలంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పై కూర్చున్న నగరి శ్రీనివాస్ (25), గంధ్రాయి గ్రామం తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే జగ్గయ్యపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ట్రాక్టర్ డ్రైవర్ పల్లెబోయిన నరసింహారావు (40), గంధ్రాయి గ్రామం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. వాహనాలను పరిమిత వేగంతో నడపాలని, వాహనాలకు అనుమతించిన లైట్లను మాత్రమే వినియోగించాలని ఆయన వాహనదారులకు సూచించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పింజర మడుగులో పారిశుద్ధ్య పనులు

కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సర్పంచ్ గుగులోత్ భాష, ఉప సర్పంచ్ విజాం నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి గోపిక, కామేపల్లి మాజీ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది గ్రామంలో పారిశుధ్య పనులను నిర్వహిం చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రతలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన వీధులు, కాలనీలు, డ్రైనేజీ లు శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. చెత్తను తొలగిస్తున్నట్లు తెలిపారు. పరిశు భ్రత అందరి బాధ్యత అని ఈ సందర్భం గా మాజీ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో గ్రామాలలో పరిశుభ్రత మెరుగుపడుతుందన్నారు. గ్రామస్తులకు ఆరోగ్యకరమైన వాతావరణా న్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సిబ్బంది మల్లెంపా టి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయలు..ఆయిల్ ఫామ్ సాగు రైతులు చేపట్టి అధిక ఆదాయం పొందాలి

## జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి మధుసూదన్.

ఏన్కూరు, మార్చి 11, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లాలో రైతులు పంటల వైవిధ్యీకరణను అవలంబిస్తూ కూరగాయ లు..ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి. మధుసూదన్ తెలిపారు. ఖమ్మం జిల్లా..ఏనుకూరు మండల పరిధిలోని హిమమ్ నగర్..లచ్చగూడెం..తూతక్క లింగన్నపేట గ్రామాలలో రైతులు సాగుచేస్తున్న ఉద్యాన పంటలను జిల్లా ఉ ద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి.మధుసూదన్ పరిశీలించా రు. ఈ సందర్భంగా మధుసూదన్ ఆయిల్ పామ్ సాగు..కూరగాయలు మరి యు ఇతర ఉద్యాన పంటల సాగు విధానాలను పరిశీలించి రైతులతో ఆయ న స్వయంగా మాట్లాడారు. వరి వంటి సంప్రదాయ పంటలతో పాటు పంట మార్పిడి పద్ధతులను అనుసరిస్తూ ఉద్యాన పంటలను సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. రైతులు పంటల వై విధ్యీకరణను అవలంబిస్తూ కూరగాయల సాగు చేపట్టి అధిక ఆదాయము పొందాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కూరగాయలు అవసరం ఎక్కువ గా ఉండటంతో ఇతర ప్రాంతాల నుండి కూరగాయలను దిగుమతి చేసుకునే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. రైతులు స్థానికంగా కూరగాయల సాగు పెంచితే మంచిలా భాలు పొందడమే కాకుండా స్థానిక అవసరాలను కూడా తీర్చవచ్చని ఆయన తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘ కాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని ఆయన పేర్కొ న్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీలు మరియు ప్రోత్సాహకా లు అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయ న సూచించారు. రైతులు ఉద్యానశాఖ సూచించిన ఆధునిక సాగు పద్ధతుల ను అనుసరించి అధిక దిగుబడులు సాధించి ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన తెలిపారు. పండ్లు..కూరగాయలు..ఇతర ఉద్యాన పంటలకు..మార్కె ట్లో మంచి ధరలు పొం దే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉద్యాన పం టల సాగు విస్తరించాలని ఆయన సూచించారు. ఉద్యాన పంటల సాగు చే యడం ద్వారా..తక్కువ భూమిలో కూడా ఎక్కువ ఆదాయం పొందవచ్చు అ ని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైరా డివిజన్ ఉద్యాన వన అధికారి ఆకుల వేణు, రైతులు పాల్గొన్నారు.



# పండ్ల వ్యాపారి చిన్న కోటి మృతి

## తల్లాడలో విషాదం

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త



తల్లాడ పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి ఈలప్రోలు చిన్నకోటి (65) మృతితో తల్లాడలో విషాదం నెలకొంది. తల్లాడలో ఎన్నో ఏళ్ళ నుండి పండ్ల వ్యాపారం చేస్తూ ప్రజల్లో గుర్తింపు పొందిన చిన్నకోటి మరణంతో పట్టణ ప్రజలు, బంధువులు విషాదంలో ఉన్నారు. ప్రజలతో ఎంతో సౌమ్యంగా వ్యవహరించే చిన్న కోటి మరణాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్న కోటికి భార్య, కుమారుడు ఉన్నారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

తల్లాడ, మార్చి 11, ప్రభాతవార్త



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా పనుల్లో భాగంగా తల్లాడ మండలంలో జరుగుతున్న పనులను ఎంపిడిఓ శ్రీధర్ రాజు పరిశీలించారు. బిల్లుపాడు, తల్లాడలో శానిటేషన్ పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుని రిమాండ్

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 11:

మార్చి10 వ తేదీన సీతారాంపురం గ్రామంలో నిమ్మల సత్యనారాయణ ఇంట్లో జరిగిన చోరీ కేసులో నిందితుడు సీతారాంపురం గ్రామానికి చెందిన సప్పా పవన్ ను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశ్వాపురం సిఐ మాట్లాడుతూ విలువైన వస్తువులు ఇంట్లో ఉంచుకో రాదని లాకర్లో భద్రపరుచుకోవాలని తెలిపారు.

# ఆర్గానిక్ నిత్యవసర సరుకుల కొనుగోలుకే ప్రణాళికలు రూపొందించాలి

**- ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**



**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలో త్వరలో ప్రారంభించబోయే గిరి మార్ట్ లో గిరిజన గ్రామాలలో సహజంగా దొరికే ఆర్గానిక్ కి సంబంధించిన నిత్యవసర సరుకులను మాత్రమే కొనుగోలుదారులకు అందించడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో గిరి మార్ట్ లో సాంప్రదాయ గిరిజన ఉత్పత్తుల సేకరణ యూనిట్ అధికారులతో చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి కంటే ముందుగానే ప్రారంభించే గిరిమార్టులో అమ్మకాలు జరిపే నిత్యవసర సరుకులు ఇంటికి అవసరమయ్యే అన్ని రకాల సామాన్లను గిరిమార్టులో పొందుపరిచి వినియోగదారులకు సరసమైన ధరలలో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గిరి మార్టులో ఎస్ హెచ్ జి మహిళల నుండి, గిరిజనుల చిన్న తరహా పరిశ్రమల ద్వారా తయారు చేస్తున్న నాణ్యత మరియు మన్నికైన వివిధ తినుబండారాలు, తృణధాన్యాలు, కిరాణా సామాన్లతో పాటు రకరకాల స్వీట్స్, నూనె సామాగ్రి, అన్ని రకాల పచ్చళ్ళు, సబ్బులు షాంపూలు, హ్యాండీ క్రాఫ్స్ వస్తువులు, జ్యూట్ బ్యాగ్స్, పూజా సామాగ్రి, వెదురు బుట్టలు, రాగి చెంబులు, ఫినాయిల్, పేపర్ ప్లేట్స్, గ్లాసులు, టిష్యూ పేపర్, అన్ని రకాల బియ్యం, అన్ని రకాల పప్పులు, ఇప్ప పూలు, కరక్కాయలు, మసాలా దినుసులు, అన్ని రకాల పౌడర్లు, జనరల్ మరియు స్టేషనరీ సామాన్లు గిరి మార్ట్ లో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలోని సంబంధిత అధికారులు, అనధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ త్వరలో ప్రారంభించబోయే గిరి మార్ట్ గురించి ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జి సి సి డీఎం సమ్మయ్య, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏ పీ ఓ పవర్ వేణు, పివిటిజి అధికారి గన్యా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ ్మనారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏ సి ఎం ఓ రమేష్, జేడీఎం హరికృష్ణ, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి

**- బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్ల సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** ప్రజా ప్రతినిధులు అధికారుల సమిష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి చేసుకోవచ్చనిఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో 18 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్, ఉపసర్పంచ్లుగా పదవులు చేపట్టిన వారంతా 3 నెలల కాలంలో ఆయా పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో తమవంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులు గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రత్యేక కార్యక్రమం సర్పంచులకు వారి చేసే అభివృద్ధి పనులకు దిక్సూచిగా ఉపయోగపడుతుందని అన్నారు.పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని సమాజానికి చాటి చెప్పే విషయంలో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో గొప్పదన్నారు. ప్రజల సమస్యలను నాల్గవ స్తంభంగా ఉన్న జర్నలిస్టులు అధికారుల దృష్టికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు కృషిచేస్తూ ప్రజాసమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలన్నారు. అనంతరం మండలంలోని ఆయా పంచాయతీల సర్పంచ్, ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ పదవులను అలంకరించిన తామంతా పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అవసరమైన మౌలికసదుపాయాలు అందించేలా చూస్తున్నామని, ప్రభుత్వం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధులను గ్రామపంచాయతీల అభివృద్ధికి ఖర్చుచేస్తూ పంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషిచేస్తున్నామన్నారు. పంచాయతీల్లో తాము చేసే అభివృద్ధి కార్యక్రమాలను జర్నలిస్టులు పత్రికల ద్వారా ప్రజలకు చూపుతుండటం ఎంతో అభినందనీయమన్నారు. ముందుగా ఎంపీడీవో జమలారెడ్డికి ప్రెస్ క్లబ్ బాధ్యులు, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మందా నాగరాజు, బొర్రాసుభద్ర, బానోతు సరోజ, బాదం వెంకటేశ్వర రెడ్డి, బానోత్ పద్మ,కుంజ కొండమ్మ, బొల్లి నిరోషా, తాటి లక్షి ్మ, గుండి బాబురావు, బానోత్ నరసింహా, వర్స మంగమ్మ, శర్ప నాగమణి, పోతూనూరి సూరమ్మ, తాటి వాణి, ఉపసర్పంచ్ లు గుండె వెంకన్న, కన్నదారి రమేష్,సుధాకర్, అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పొక్కుల రవి, తోట మల్ల వెంకటరమణ, సున్నం కృష్ణవేణి,మోడెం రాధాకృష్ణ, చప్పిడి కుమారి, భూక్య మోహన్ రావు, పాటు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు, అధ్యక్షులు బిజ్జం వెంకట్రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి గుద్దేటి ప్రవీణ్,గౌరవ సలహాదారులు కొండారెడ్డి, కోశాధికారి గొడపర్తి రాంబాబు, ఉపాధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, సభ్యులు మారుడి చంద్రశేఖర్రెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, అన్వేష్రరాజు, తేజావత్ గాంధీ, పల్లంటి రమేష్, కందుకూరి శ్రీనివాసచారి, రాము, దుద్దుకూరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**సారపాక, ప్రభాతవార్త:** సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు పదవ తరగతి విద్యార్థులకు 9 వ తరగతి విద్యార్థులు మంగళవారం ఘనంగా వీడ్కోలు అభినందన సభను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ గురుబ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎన్.ఆర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల విద్యను ముగించుకొని కళాశాల విద్యలోకి అడుగుపెడుతున్న మాకు ఎన్నో మధుర జ్ఞాపకాలను ఇచ్చినటువంటి పాఠశాల యాజమాన్యంకు ఉపాధ్యాయులుకు కృతజ్ఞతలు తెలిపారు.. మంచి మాటలను ఉత్తమ నడవడికను నేర్పిన గురువులను ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధనను భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సభను ఉద్దేశించి ముఖ్యఅతిథి డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు పదవ తరగతిలోనే ప్రారంభమవుతుందన్నారు విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లాలంటే మంచి నడవడిక తో పాటు గురువులు పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవం కలిగి ఉండాలి క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. కనుక పాఠశాల విద్యానంతరం విద్యార్థులకు ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుంది అందుకే మంచి మార్కులు తెచ్చుకొని మీకు మీ తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తేవాలని కోరుతూ అందర్నీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్వర్ణ కుమారి, పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** పర్ణశాల పి హెచ్ సి పరిధిలోగల గౌరారం ఆశ్రమ బాలికల పాఠశాలలో పి.హెచ్.సి డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వైద్యాధికారి డాక్టర్ రేణుక రెడ్డి అవగాహన కల్పించారు పాఠశాలలో వంటశాలను పరీక్షి ంచి పిల్లలకు ఇస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం తాటివారిగూడెంలో వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం తనిఖీ చేసి చిన్నపిల్లలకి ఇస్తున్న టీకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వార్డెన్ పూనెం లక్ష్మీ ్మపతి సూపర్వైజర్ అమ్మాజీ హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు పార్వతీ సారిక ఎం ఎల్ హెచ్ పి శిరీష ఆశలు పాల్గొన్నారు.




# నేషనల్ అవార్డ్స్ అందుకున్న హీల్ గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:** ఇండియన్ బ్రిలియంట్ ఓలింపియాడ్ పరీక్షలలో హీల్ గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొని కొంతమంది విద్యార్థులు డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో అక్కడి నుంచి వల్లే అనూష (7 వ తరగతి) అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికై జాతీయ స్థాయిలో స్టేట్ టాపర్‌గా నిలిచి ప్రతిభను కనబరిచింది. అదేవిధంగా హీల్ గౌతమ్ మోడల్ పాఠశాల ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ వారు దేశంలోని అత్యుత్తమ పాఠశాలల్లో ఒకటిగా స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ అవార్డుని కూడా గెలుచుకుంది. బుధవారం భారతీయ కళాభవన్, కింగ్ కోటి, హైదరాబాద్‌లో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ అవార్డు సెరెమోనీలో ముఖ్య అతిధులు శివబాలాజీ (సినీనటుడు ), డాక్టర్ పి.భువనేశ్వరి ( నేషనల్ రైఫిల్ షూటింగ్ గోల్డ్ మేడలిస్ట్ ), సుహాసిని పాండ్యం (మిస్ ఇండియా, ఇంటర్నేషనల్ నేషనల్ విన్నర్ ), కపిల్ దేవ్ (యుగ టీవీ నెట్వర్క్ వ్యవస్థాపకులు ), (బి. రామకృష్ణ ( ఐబీఓ వ్యవస్థాపకులు) మరికొందరికి చేతుల మీదుగా ఈ అవార్డుని మృదుల జయన (హీల్ గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్)కి అందజేశారు. ఈ సందర్భంగా హీల్ గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మృదుల జయన మాట్లాడుతూ.. 2 అవార్డులను కూడా మాకు అందజేయడం చాలా ఆనందకరంగా వుంది అని ,భవిష్యత్తులో మరెన్నో అవార్డ్స్ ని ఇలాగే అందుకుంటామని మృదుల జయన తెలిపారు.

# క్రికెట్ క్రీడాకారులకు కిట్లు పంపిణీ

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**



భద్రాచలంలో యువ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏకే 47 స్పోర్ట్ సంస్థ బుధవారం యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేసింది. ఒక్కో క్రీడాకారునికి రూ.40 వేలు విలువ చేసే క్రీడా పరికరాలను ఇద్దరు క్రీడాకారులకు అందజేశారు. భవిష్యత్తులో సైతం ఇలాంటి సహాయాలతో యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకే47 స్పోర్ట్ సంస్థకు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖలీల్, క్రికెట్ కోచ్ శరణ్‌తేజ, లల్లూ పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

**- ఎంఈవో తోటమల్ల రమ వెల్లడి**

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**
ఈ నెల 14 నుంచి ప్రారంభయ్యే పదో తరగతి పరీక్షలకు భద్రాచలం పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారిణి తోటమల్ల రమ పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 1120 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలికి ఉదయం 8:30 నుండి అనుమతిస్తారని, ఎండాకాలం దృష్ట్యా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తగు శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో తెలిపారు.

# ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

## - టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్ రావు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి11:

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టి బి జి కె ఎస్)కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్ రావు అన్నారు. ఆయన మణుగూరు ఏరియా పీవీ కాలనీ జామే మజీద్ హే హుదా బాంబే కాలనీ మసీదులో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో బుధవారం ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో నిష్టగా కఠినమైన ఉపవాస దీక్షను నిర్వహిస్తారని చివరి రోజు నెలవంక చూసిన తర్వాత దీక్ష విరమిస్తారని ఈ సందర్భంలో ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే ఉపవాస దీక్ష ఇఫ్తార్ విందు మత సామ్రాస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం రెండు పర్యాయాలు కూడా ముస్లిం సోదరుల కొరకు, సింగరేణి కార్మికుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్ని దేనిని ఆయన ప్రశంసించారు, గతంలో సింగరేణిలో రంజాన్ సెలవు ఉండేది కాదని టి బి జి కె ఎస్ చొరవతో కెసిఆర్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ ఆప్షనల్ హాలిడే గా ప్రకటించి అమలు చేస్తున్నారని ఆ ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేనిని ఆయన



గుర్తు చేశారు. అదేవిధంగా మణుగూరులో కూడా సింగరేణి ముస్లిం ఉద్యోగులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని ఎంతగానో ఆదరించాలని ఆదరిస్తున్నారని వారి స్నేహభావాన్ని ఏనాడు తాను మర్చిపోనని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో తెలంగాణలో రాబోయే ప్రభుత్వం బి.ఆర్.ఎస్ దేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిపి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కురి నాగేశ్వరరావు , పోశం నరసింహారావు, కుంటా లక్ష్మణ్, ఐ.శంకర్, ఎస్ మోహన్ రావు, ఎస్ రామారావు, ఎం వి శ్రీనివాస్, బానోత్ కృష్ణ, కే ఉపేందర్, టంగుటూరి శ్రీనివాస్, డి వెంకటేశ్వర్లు, కీసర శ్రీనివాసరెడ్డి, అత్తులూరి రవీందర్, యు శ్రీనివాస్ అమీనుద్దీన్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీ ృనగరం



గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని లక్ష్మీ ృనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం రాజమ్మ విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు బుధవారం పంచాయతీ పరిధిలోని ఉన్న విద్యుత్ సమస్యలపై గ్రామంలో తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాజమ్మ మాట్లాడుతూ వారం రోజులుగా ఓవర్ హెడ్ ట్యాంక్ లోకి మంచినీరు ఎక్కడం లేదని దీనికి కారణం మోటార్ కి త్రి ఫేస్ కరెంటు కావాల్సి ఉండగా సింగిల్ ఫేస్ మాత్రమే సరఫరా అవడంతో మోటారు తిరగట్లేదని ఆమె అన్నారు విద్యుత్ అధికారులను అడిగితే ట్రాన్స్ఫార్మర్ లో త్రీఫేస్ కరెంటు ఉందని చెప్తున్నారని కానీ అక్కడ పరిశీలన చేస్తే సింగిల్ ఫేస్ కరెంటు మాత్రమే వస్తుందని దీని వలన మోటార్ పనిచేయక మంచినీటి ఇబ్బందులు వచ్చాయని ఆమె తెలిపారు అలాగే పంచాయతీ నుంచి మూడు నెలల క్రితం కరెంటు పోల్స్ కావాలని తీర్మానం చేసినా ఇంతవరకు విద్యుత్ అధికారుల స్పందించలేదని విమర్శించారు లక్ష్మీ ృనగరం బ్యాంకు దగ్గర కొత్త దుమ్ముగూడెంలో కరెంట్ పోల్స్ వంగిపోయి ఉన్నాయని వాటిని మార్చమని అడిగినా ఇంతవరకు స్పందించలేదని సర్పంచ్ ఆరోపించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బేగ్ మాజీ ఉపసర్పంచ్ గుడ్ల రాంబాబు వీరేందర్ రెడ్డి శ్రీకాకులపు గౌరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

## - దోమలవాగు నుండి పంటపొలాలకు నీరు

## విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.బూర్గంపహాడ్ మండల పరిధిలోని నకిరిపేట గ్రామపంచాయతీ పరిధిలోని దోమలవాగు నుండి దిగువనున్న పంటపొలాలకు మంగళవారం సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి భూమి పూజ నిర్వహించి స్వయంగా పార పలుగు పట్టి మట్టిని తవ్వి నీరు విడుదల చేయించారు. భద్రాద్రి కొత్తగూడెంజిల్లాకు తలమానికమైన సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నకిరిపేట పరిధిలోని దోమలవాగును అనుసంధానిస్తూ మినీ రిజర్వాయర్గా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుప్రస్తుతం దోమలవాగు పరిధిలో ఉన్న లక్ష్మీ ృపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర, నకిరిపేట, గోపాలపురం, పోలవరం, కొమ్ము నకిరిపేట, వేపలగడ్డ గ్రామాల పరిధిలోని సుమారు 700-800 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించడమే లక్ష ్యంగా దోమలవాగు తూము ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పంటపొలాలకు నీరు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం వారిని ఆనాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు



ప్రవేశపెట్టారని నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష ్యంగా తప్పులతడకగా ఉన్న ధరణిని మార్చి భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు నీటిఎద్దడిలేకుండాప్రాంతాలవారీగా ఉన్న వసతుల ను బట్టి అవసరమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎప్పుడూ తాము కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలా రెడ్డి ,మండల అధికారులు, పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్,సర్పంచులు బాదం వెంకటేశ్వర రెడ్డి, షర్ప నాగమణి,బానోత్ పద్మ బొర్ర సుభద్ర,మందా నాగరాజు, తాటివాని,బొల్లినిరోషా,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, భజన ప్రసాద్,ఎడమ కంటి పిచ్చిరెడ్డి, ఎడమ కంటే సుధాకర్ రెడ్డి,స్థానిక రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూప అనిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు ఫౌండేషన్ చైర్మన్ అనిల్ మాట్లాడుతూ ఏజెన్సీలో పేద విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలని అన్నారు విద్య తోనే ఏదైనా సాధించగలమని సరైన లక్ష ్యం పెట్టుకొని కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన నడవడిక విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకుపోతుందని కష్టపడి చదివే విద్యార్థులకు పేదరికం అడ్డం కాకూడదు అని ఫౌండేషన్ తరపున ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో మాకు తోచిన సహాయం విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు పదో తరగతి పరీక్షలలో మంచి రిజల్ట్ తీసుకువచ్చి కస్తూర్బా గాంధీ స్కూలుకు మీ తల్లిదండ్రులకు మీ టీచర్స్ కు మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి శోభారాణి ఎస్.విజయలక్ష్మి ృ బి.కృష్ణకుమారి రమాదేవి సారమ్మ ఎస్ దుర్గ కే అమల నారాయణ రావు పేట సర్పంచ్ ఆదినారాయణ నాయకులు వీరభద్రం వేణు తదితరులు పాల్గొన్నారు.




# బాలమేళాలో సారపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థికి తృతీయ బహుమతి

సారపాక, ప్రభాతవార్త: జిల్లాస్థాయిలో నిర్వహించిన బాల మేళ లో కథనం వివరించుట లో సారపాకలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి మోక్షి త్ కు జిల్లా స్థాయి తృతీయ బహుమతి లభించింది.తరగతి పాఠ్యాంశాలు, గ్రంథాలయం అనే రెండు అంశాల్లో పోటీ నిర్వహించగా జిల్లాస్థాయిలో బహుమతి ని కైవసం చేసుకున్న సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు దూద బహుమతి గెలుచుకున్న విద్యార్థిని పాఠశాల సిబ్బందిని అభినందించారు.బాలుడికి వెంట ఉండి ఆత్మవిశ్వాసం అందించి




తమ పాఠశాల ప్రతిభను జిల్లా స్థాయికి తీసుకెళ్లిన అనిత టీచర్ ను విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల బృందం అభినందించారు.

# మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు మొదటగా బెండలపాడు గ్రామంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమలో భాగంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన మంచినీటి సరఫరా కార్యక్రమంలో ఆయన పాల్గొని శుద్ధ నీటిని మాత్రమే త్రాగాలన్నారు నీటిలో రకాలు వాటిలో మినరల్స్ ఎలా ఉంటాయని దానిపై శాస్త్రీయమైన పరిశోధన చేసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు అక్కడే ఉన్న పాఠశాలను తలఖీ చేశారు విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి విద్యార్థులను పలు ప్రశ్నలు అడగడంతో సమాధానం చెప్పడంతో కలెక్టర్ అంకిత్ సంతృప్తి వ్యక్తం చేసినారు ఉపాధ్యాయుల చేత బోధనలో మెలుకువ తెలుసుకొని సూచనలను సలహాలు ఇవ్వడం జరిగింది పాఠశాల లో ఉన్న మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు మధ్యాహ్నం భోజన వంటకాల సరుకులను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు అనంతరం గ్రామంలోని సీసీ రోడ్డును వేసేందుకు చేపడుతున్న పనులను పరిశీలించినారు . అలానే గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఇందిరమ్మ ఇంటిని .ఇంటి లోపల లబ్ధిదారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్ అంకితకు శాలువాతో ఘనంగా సన్మానించి నారు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి అంటూ లభ్యందారులతో మాట్లాడారు అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల తో పాటు వివో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించినారు అదేవిధంగా చంద్రుగొండలో నిర్మాణంలో ఉన్న నూతన అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చంద్రుగొండలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆశ్రమ లో ఉన్న అసౌకర్యాలను విద్యార్థులు ఒక్కొక్కటిగా కలెక్టర్కు వివరించారు ముఖ్యముగా ఆశ్రమ పాఠశాలలు మూత్రశాల . తరగతి గదులు సరిపడ లేవు అలానే గేమ్స్ ఆడించే పిఈటి పోస్ట్ ఖాళీగా ఉందని విద్యార్థులు చెప్పడంతో ఐటిడిఏ పిఓ తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు చంద్రుగొండ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు మండలంలో కలెక్టర్ సుడిగాలి పడటంతో దాదాపు అన్ని శాఖల అధికారులందరూ హాజరైనారు ప్రతి చిన్న విషయాన్ని పసిగట్టి కలెక్టర్ తెలుసుకోవడంతో తో పాటు కలెక్టర్ అంకిత్ అరా తీయటం పట్ల అధికారులు ముచ్చమట్టలు కు



కారణమైందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోర్ర లలిత వాటర్ గ్రిడ్ ఈ ఈ తిరుమలేష్ పి ఆర్ డి ఈ సైదుల్ రెడ్డి ఏఈలు శ్రీనివాస్ సాయి కృష్ణ తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ మండల ప్రత్యేక అధికారి సంజీవరావు ఎంఈఓ సూరయ్య ప్రజాప్రతినిధులుదిశా కమిటీ సభ్యులు భోర్ర సురేష్ ఫసల్ బక్షి అధికార పార్టీ నాయకులు బొజ్జ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

**- అన్ని పంచాయతీల సర్పంచ్‌లు హాజరు కావాలి...**

**- టెలీ కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, మార్చి 11 ప్రభాతవార్త: ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రేపు నిర్వహించు సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సహా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, వాటి అమలు విధానం, లబ్ధిదారులు వాటిని ఎలా పొందగలరు వంటి అంశాలపై సమగ్రంగా వివరించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్రపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు 99 రోజుల ప్రజాపాలన కార్యాచరణ ప్రణాళికపై కూడా పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 10 ప్రధాన అంశాలు, వాటి ప్రాధాన్యతను ప్రజా ప్రతినిధులకు వివరించాలని తెలిపారు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, ఉచిత విద్యుత్ సదుపాయం, మహాలక్ష్మి పథకం,అలాగే విద్య, వైద్య శాఖల ద్వారా అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారో సంబంధిత వివరాలు కూడా అందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి తగిన సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్‌లు, భోజనం, అల్పాహారం, స్నాక్స్ తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని చెప్పారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఐడి కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.




## కార్పొరేట్ కార్యాలయములో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం



కొత్తగూడెం, మార్చి 11 ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన కార్యాలయములోని జీఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం ఛాంబర్ లో బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జీఎం(పర్సనల్), ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియుసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం పాత గేటు నుండి బాబు క్యాంప్ వరకు రోడ్డు విస్తరణ చేయాలనీ, ప్రధాన ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన భవనంలో ఎక్స్ రే, సిటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలను ఏర్పాటు చేయాలని, కొత్తగా నిర్మించిన ఫంక్షన్ హాల్‌లో డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ నిర్మాణం, ప్రకాశం స్టేడియం మైదానాన్ని చదును చేయడం, వాకింగ్ ట్రాక్ వెంట ఉన్న పొదలను శుభ్రం చేయాలని అన్నారు. బంగ్లోస్ ఏరియాలోని క్వార్టర్లకు నీటి సమస్యను నివారించడానికి 2 పంప్ హౌస్‌ను పునరుద్ధరించాలని కోరారు. పలు అంశాలపై సుదీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జీఎంకవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుర్తింపు సంఘం సెంట్రల్ సెక్రటరీ( ఏఐటియూసి) వంగా వెంకట్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్ వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(ఎక్స్ప్లోరేషన్) రాజ్ కుమార్, ఏజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, డిజిఎం(సివిల్) రాజేంద్ర ప్రసాద్, ఏఐటీతయూసి కార్పొరేట్ అసిస్టంట్ బ్రాంచ్ సెక్రటరీ రాము, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన వారు మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలి...

**- 8 మందికి సీనియర్ సెక్యూరిటీ గార్డులుగా పదోన్నతి**

**- అభినందించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్**



కొత్తగూడెం, మార్చి 11 ప్రభాతవార్త: సింగరేణి ఎస్ అండ్ పిసి విభాగం కార్పొరేట్ ఏరియా నుండి 8 మంది సెక్యూరిటీ గార్డులు సీనియర్ సెక్యూరిటీ గార్డులుగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన కె. లక్ష్మీ నరసమ్మ, ఎస్. భాస్కర్, ఆర్. నారాయణ రావు, సిహెచ్ శ్రీనివాస్, ఆర్. వెంకటేశ్వర్లు, డి.మదన్ సింగ్, బి. రామచంద్రు, డి. హీరాలాల్ ను ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండి జాకీర్ హుస్సేన్ వారిని రెండు చెవరాన్ పట్టీలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి జాకీ



హుస్సేన్ ఏరియా సెక్యూరిటీ అధికారి మాట్లాడుతూ... సీనియర్ సెక్యూరిటీ గార్డులుగా పదోన్నతి పొందిన సందర్భంగా మరింత బాధ్యతగా విధులు నిర్వహించి సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణరెడ్డి, జమేదారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి కాకర్ల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- మూడు రోజుల ప్రత్యేక పూజా కార్యక్రమాలకు సర్వం సిద్ధం**



జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 11: మండల పరిధిలోని కాకర్ల గ్రామం సమీపంలో ఎత్తైన పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ రుక్మిణీ సహిత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని కాకర్ల శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. 12వ తేదీ నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు గురువారం నాడు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, అంకురార్పణ హోమము, దేవతాహ్వానము, ధ్వజారోహణము ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి యాగశాలలో చతుష్టానార్చనలు, నిత్య పూర్ణాహుతి పూజతో పాటు 10 గంటలకు శ్రీవారి కల్యాణాన్ని జరుపనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న సమారాధన, సాయంత్రం ఐదు గంటలకు ఊరేగింపు ఉత్సవ సేవ, 14వ తేదీన ఉదయం నుంచి యాగశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కాకర్ల శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.

## "చిట్టి మనసుల్లో" ఎంతో ఆనందం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 11:** పసితనం నుంచే లేత మనసులు చుట్టూ చూస్తూ ఆలోచన చేస్తుంటాయి. నెలల వయస్సు నుంచి బుడిబుడి నడకలు ప్రారంభించి ముద్దు ముద్దుగా బోసి నవ్వులతో ముచ్చట్లు చెప్పాలని చూస్తారు. అమ్మ, నాన్న, తాత, మామ, అత్త అంటూ నత్తినత్తిగా పలుకుతూ వాళ్ళను కూడా గుర్తిస్తారు. రెండు, మూడేళ్ల వయస్సు వస్తుందంటే చాలు పెద్దవాళ్ళు చేసే పనులు వాళ్ళు కూడా చేయాలని ప్రయత్నిస్తుంటారు. మారుమూల పల్లెల్లో పాలుతాగే వయస్సు చిన్న పిల్లలను సైతం ఇంటి దగ్గర పెద్దలకు అప్పగించి తల్లులు కూలి పనులకు వెళుతుంటారు. బాల్యం నుంచే పెద్దలు చేసే ఇంటి పనులను చేయటానికి సిద్ధమవుతుంటారు. ఇదిగో ఈ " చిట్టి మనస్సులోని ఆనందం "చూస్తే ఎంతో ముద్దుగా అనిపిస్తుంది. మండలంలోని బీపురుగూడెం గ్రామంలో పశువులు పొలానికి మేతకు వెళ్లగా రోడ్డుపై పశువుల పేడను స్టీలు బొచ్చెలో వేసుకొని తీసుకెళ్ళేందుకు ఇద్దరు చిన్నారులు పోటీ పడుతూ, బుడతడు ఏడుస్తూ వెంటపడటం ముచ్చటేస్తోంది. వాడు అంతటితో ఆగుతాడా ఇంటికెళ్లి ఇంకెంత రచ్చ చేస్తాడో.... రోజూ పెద్దవాళ్ళు చేస్తున్న పనిని వారూ చేయాలనే పిల్లల్లో తపన ఇది. పెద్ద స్టీలు బొచ్చెలో చిట్టి చేతులతో పశువుల పేడను వేసుకొని వెళ్ళటం " చిట్టి మనసులకు " మాత్రం ఈ పని ఎంతో ఆనందాన్ని ఇస్తుంది.



## వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో, ఎంపీవో



జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 11: మండల పరిధిలోని జూలూరుపాడు ఎస్సీ హాస్టల్ ను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ( ఎంపీడీవో ) తాళ్లూరి రవి, పడమట నరసాపురంలోని పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ను మండల పంచాయతీల అధికారి ( ఎంపీఓ ) తులసీరామ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్ విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంట విధానం మరియు పరిశుభ్రత అంశాలను పరిశీలించి, విద్యార్థులకు సమయానికి పౌష్టికాహారం అందించేలా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అలాగే వసతి గృహంలో శుభ్రత, వంటశాల నిర్వహణ మరియు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహాల్లో ప్రభుత్వం నిబంధనలను కచ్చితంగా పాటించాలని బాధ్యులకు వారు సూచించారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకై మండల స్థాయిలో ఎంపికలు



అన్నపురెడ్డిపల్లి, మార్చి 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, హన్మకొండల్లోని ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకై మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించబడతాయని.విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉడేటి ఆనంద్ కుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో ఎంపికలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న బాలబాలికలకు మార్చి 13 నుండి 17వ తారీకు వరకు ఎంపికలు ఉంటాయన్నారు. ఎంపికలను పీడీలు సున్నం కృష్ణారావు, లకావత్ జయరాం, పీఈటీలు శీలం శ్రీనివాస్, వగ్గేల స్వాతి నిర్వహిస్తారన్నారు.

## మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్

**- ప్రారంభించి పాల్గొన్న చైర్పర్సన్, కమిషనర్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, పోలీస్ యంత్రాంగం**

**మధిర మార్చి 11 ప్రభాతవార్త:**

మధిర మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం 2కే రన్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్నీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు. వైస్ చైర్ పర్సన్ కోన ధనికుమార్ పట్టణ సీఐ దోమల రమేష్ పోలీస్ యంత్రాంగం కౌన్సిలర్లు వాకర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు యువకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా కమిషనర్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై ప్రజలకు వివరించే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూపకల్పనలో 99 రోజులపాటు పట్టణాలు గ్రామలలో



సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ప్రజా సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షి ంచడం వంటి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు సమిష్టిగా సమన్వయం ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖలు పనిచేయను ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేయడంతో పాటు విస్తృత ప్రచారాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ లో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో భాగంగా 2కే రన్ నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ శాఖ వారు, వాకర్స్ మరియు మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## హోటల్స్ రెస్టారెంట్‌లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**మధిర మార్చి 11 ప్రభాతవార్త:** మధిర పట్టణంలోని హోటల్లు రెస్టారెంట్లలో నాణ్యత ప్రమాణాలపై మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ దృష్టి సారించారు. బుధవారం పట్టణంలో పలు రెస్టారెంట్లు హోటల్లలో ఆకస్మిక తనిఖీల నిర్వహించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా తనిఖీ చేసి ఆయా నిర్వాహకులకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఆహార పదార్థాలు నిలువ ఉంచరాదని, నాణ్యత ప్రమాణాలు లేని ముడి పదార్థాలను వాడరాదని, తయారుచేసే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండాలని తప్పనిసరిగా వంట పదార్థాలపై ఈగలు వాలాకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు యజమానులకు ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రమాణాలు పాటించాలని



లేనిచో చట్టపరమైన చర్యలకు భాద్యులు అవుతారని హెచ్చరించారు. అలాగే పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఏజెన్సీ వాళ్లకు ఆదేశించడం జరిగింది.కమీషనర్ తో పాటు మేనేజర్ ఉదయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శివ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రక్షా హాస్పటల్ వారి ఆరోగ్య యాత్రను జయప్రదం చేయండి

**బోనకల్, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రముఖ శ్రీ రక్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తారీకు నుండి ఆరోగ్య యాత్రను ప్రారంభిస్తున్నట్లు శ్రీ రక్షా హాస్పిటల్ యజమాని గోంగూర వెంకటేశ్వర్లు తెలియజేశారు. 14 వ తారీకు ఉదయం 10 గంటలకు బోనకల్ మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం ముష్టికుంట గ్రామంలో ఈ ఆరోగ్య యాత్రలో రోగులకు బిపి, షుగర్, కిడ్నీ, లివర్, గ్యాస్ట్రో సంబంధించిన వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించి రోగులకు ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయబడునని శ్రీ రక్షా హాస్పిటల్ తరఫున ఈరోజు బోనకల్ వచ్చిన ఆత్మకూరి నాగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, దొంతు రాధాకృష్ణ తెలియజేశారు. బోనకల్ వస్తున్న ఈ ఆరోగ్య యాత్రకు తమ సహకారాన్ని అందించి



జయప్రదం చేయాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, బానోతు కొండాని కోరారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్ ఉప సర్పంచ్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, వార్డు నెంబర్లు జరపల లావణ్య, ఎస్.కె మీరా, మరీద్ శేషు, 9వ వార్డు ఇంచార్జ్ జరపల శివకృష్ణ పాల్గొన్నారు.

## పరిశుద్ధ సిలువ మార్గం ఘనంగా నిర్వహించిన కలకోట ఆర్‌సిఎం

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలకోట గ్రామంలో ఆర్‌సిఎం సంఘస్తులు పరిశుద్ధ సిలువ మార్గాన్ని ఘనంగా నిర్వహించారు. లెంట్ కాలం సందర్భంగా యేసుక్రీస్తు శ్రమలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని ఆర్‌సిఎం విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు సిలువ మార్గంలోని 14 స్థలాలను స్మరించుకుంటూ భక్తులు ప్రార్థనలు చేస్తూ గ్రామ వీధుల గుండా సిలువను మోస్తూ ప్రదర్శనగా వెళ్లారు.ఈ సందర్భంగా పాస్టర్ మరియు సంఘ పెద్దలు మాట్లాడుతూ, యేసుక్రీస్తు చూపించిన ప్రేమ, త్యాగ



మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళలు, యువత, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## పది లో ప్రతిభ చాటే ఇద్దరు విద్యార్థులకు, ఒక ఉపాధ్యాయుడితో కలిసి విమాన యాత్ర చేపిస్తామని ప్రకటన

**- మండలంలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన ఊటుకూరి ఫౌండేషన్ అధ్యక్షుడు ఊటుకూరు నాగేశ్వరరావు**

బోనకల్, ప్రభాతవార్త : మండలంలోని తూటికుంట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ దామాల పుల్లయ్య సందర్శించిన క్రమంలో ఊటుకూరి ఫౌండేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు అక్కడికి వచ్చి పది పదిలో ప్రతిభ చాటే విద్యార్థులకు తమ వంతుగా ప్రోత్సాహక బహుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. మరి జీవితంలో మంచి తీపు గుర్తుగా ఉండేలా విమాన యాత్ర చేపిస్తామని తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండల వ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన బాలుర నుంచి ఒకరికి బాలికల నుంచి ఒకరికి విమాన యాత్ర అవకాశం కల్పిస్తామన్నారు. వీరితోపాటు ఒక ఉపాధ్యాయుడికి కూడా అవకాశం కల్పించుకున్నట్లు తెలిపారు. జాదుతో ప్రోత్సాహం నింపేందుకుగాను తమ ఫౌండేషన్ ద్వారా ఈ నిర్ణయం



తీసుకున్నట్లు ప్రకటించారు. ఫౌండేషన్ వినూత్నంగా విమాన జర్నీకి ముందుకు వచ్చినందుకు గాను ఎంఈఓ పుల్లయ్య ఆయనకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్పులు సాధించాలని సూచించారు.

## బోనకల్ మండల కేంద్రంలో డ్రైనేజ్ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపాలి

- కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్
- ఆర్ అండ్ బి అధికారులతో చర్చించిన బీపీ నాయక్



**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆర్ఓబి కింద జరుగుతున్న డ్రైనేజ్ క్లీనింగ్ ను ఆర్ బి శాఖ వారి సమన్వయంతో శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక పాలకవర్గాన్ని కోరారు మీరు చేసే తాత్కాలిక మరమ్మత్తుల వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని స్థానిక ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని నొక్కి వక్కాణించారు తెలంగాణలోని ఆర్ అండ్ బి శాఖ డిపార్ట్‌మెంట్ అధికారులు కంటే మాకే అంతా మాకే తెలుసు" అని గర్వంగా ఉన్నవారికి గట్టి గుణపాఠం చెప్పారు. మొట్టికాయలు వేసి తాత్కాలికంగా పనులు చేసిన విషయంలో వారు స్పష్టంగా హెచ్చరించారు - ఇది శాశ్వత పరిష్కారం కాదు, సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలి, స్పష్టమైన ఆదేశాలు లేకుండా పనులు చేయకూడదు. అని అన్నారు.బీపీ నాయక్ ఈ విషయంలో చొరవ తీసుకుని, పక్కా ప్రణాళికతో రావాలని, అంచనా వివరాలు త్వరలో అందజేయాలని అధికారులను కోరారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి నాయకులు పాల్గొన్నారు.

## బోనకల్‌లో బ్రిడ్జ్ కింద ఆర్‌ఓబి డ్రైనేజీ పనులపై ఆర్ ఎండ్ బి జేఈ శ్రీకాంత్ పరిశీలన

- పని వివరాలను ఆర్ అండ్ బి ఏఈకి వివరిస్తున్న ఉపసర్పంచ్ కొండ



**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆర్ఓబి కింద మెయిన్ రోడ్డుపై జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆర్ అండ్ బి శాఖ జూనియర్ ఇంజనీర్ శ్రీకాంత్ బుధవారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని తెలిపారు.పూర్తి నిధులు విడుదల అయ్యే వరకు స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను నిర్వహించాలని పంచాయతీ పాలకవర్గాన్ని మరియు సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ డ్రైనేజీ పనుల పరిస్థితి గురించి దగ్గరుండి వివరించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని కొండ తెలిపారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే బోనకల్ మండల కేంద్రంలో వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వ సమస్యలు మరియు దుర్వాసన తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.డ్రైనేజీ పనులు కొనసాగుతుండగా వివాదం సృష్టించి అధికారులకు ఫిర్యాదు చేసి పనులకు ఆటంకం కలిగించిన నాయకులు అధికారులు వచ్చినప్పుడు కనీసం అటువైపు రాకపోవడం గమనార్హం.

# "పది" పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన 6వ బెటాలియన్ పోలీస్ టీం






**లక్షీ  ్మదేవిపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:**
లక్షీ  ్మదేవిపల్లి మండలం పరిధిలోని చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. 6వ బెటాలియన్ పోలీస్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు శ్రద్ధగా చదివి శాతం వందకు వంద ఉత్తీర్ణులు కావాలని వక్తలు సూచించారు. పరీక్షలకు భయపడకుండా మనోధైర్యంతో రాయాలని ప్రోత్స హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు...

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త:**
తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాల సందర్భంగా పాత పాల్వంచలోని మజిద్ఎమహ్మదీయ మజిద్ లో మంగళవారం రాత్రి కొత్వాల తోపాటు ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మజిద్ కమిటీ సభ్యులు కొత్వాల ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఎంతో నియమ నిష్టలతో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ కమిటీ సభ్యులు షేక్ జానీమియా, షేక్ ఖాజామియా, షేక్ ఖయ్యుమ్, ఇమామ్, షేక్ యాకుబ్, షేక్ హయమత్ , షేక్ షాకీర్, షేక్ నజీర్, సయ్యద్ యాకుబ్, కరీమ్, ఖుర్షిద్, వాసుమల్ల సుందర్ రావు, వనమా చినబాబు, చిన్న పండు, తిరుపతి, యాటా నాని, యాదా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణపు లక్ష్మణస్వామి మృతికి కొత్వాల సంతాపం



**పాల్వంచ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త:**
పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామ నివాసి శ్రావణపు లక్ష ్మణస్వామి (76) అనారోగ్యంతో మరణించారు. ఆయన కుమారుడు శ్రావణపు సత్యనారాయణ మల్లూరు దేవాలయం కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్నారు. జగన్నాధపురంలోని ఆయన స్వగృహంలో ఉంచిన మృతదేహానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు గంధం నర్సిం హారావు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ...




**లక్షీ  ్మదేవిపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:**
కొత్తగూడెం త్రివేణి పాఠశాల విద్యార్థులు ఎస్ఓఎఫ్ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ 202526 లో ప్రతిభ కనబరచి బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం. వాసవి, ఎం. నిహాల్, కె. శ్రీ విఘ్నేష్, వి. శ్రీచరణ్, టీ. ప్రణవ్ విద్యార్థులు అద్భుత ప్రతిభకనబరచి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షి  ంచారు. కృషి, పట్టుదలతో చదివితే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలరని వారు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో సి.ఆర్.ఓ కె. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, క్యాంపస్ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు. త్రివేణి పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ చిన్నారులకు చేయూత...

**- బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ వితరణ...**



**పాల్వంచ రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**
బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలోని బంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని కోయగట్టు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న నిరుపేద 40 మంది విద్యార్థులకు విలువైన బట్టలు, చెప్పులను పంపిణీ చేశారు. చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నీలేష్ ఇండియన్, వాలంటీర్ రూప్లా నాయక్, గ్రామ సర్పంచ్, అంగన్వాడీ టీచర్ సుజాత, గ్రామస్థులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..




**కొత్తగూడెం లీగల్, మార్చి 11 ప్రభాతవార్త:**
కొత్తగూడెం న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం ఈ నెల 26 నా జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం నేటితో ముగిసింది. మొత్తం పది పోస్టులకు నాలుగు పోస్టులు మహిళలకు రిజర్వ్ కాగా ఆరు పోస్టులు జనరల్ క్యాటగిరి లో ఉంటాయని, మొత్తం పది పోస్టులకు 52 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. గురువారం స్క్రూటిని ఉంటుందని, అనంతరం నామినేషన్లు ఉపసంహారణ కు 16 మార్చి సాయంత్రం 5 గంటలకు వరకు గడువు ఉన్నట్లు గణేష్ బాబు తెలిపారు. ఉపసంహారణ అనంతరం పోటి చేయు అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల ఉంటుందని గణేష్ బాబు తెలిపారు. పోలింగ్ ఈ నెల 26 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ఉంటుందని చెప్పారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులు గా అరికెల కరుణాకర్, పిల్లి వేణువాసరావు భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ప్యానల్ కు కిరణ్ ముదల్కర్ ప్యానల్ కు ప్రధాన పోటీ ఉండే అవకాశం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది

**- హక్కుల పరిరక్షణ కోసం మహిళలు ఐఖ్యంగా పోరాడాలి**
**- అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి**

**కొత్తగూడెం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త:**
మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది పులుకుతుందని, మహిళల కోసం రూపొందించిన రక్షణ చట్టాలు, హక్కులు పరిరక్షించబడాలంటే ఐఖ్య పోరాటాలు చేయాలని ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్క్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఏఐటియూసి మహిళా విభాగం ఆధ్వర్యంలో సింగరేణిప్రధాన కార్యాలయం, మెయిన్ హాస్పటల్లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఐటి జిడిఎం రాజ్యలక్ష్మి, వద్మ, డా.రాజీవ్ తేజ్, స్టాఫ్ నర్సు విజయలక్ష్మీలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారి రాజ్యలక్ష్మి, డాక్టర్ రాజీవ్ తేజ్ మాట్లాడుతూ... మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదనే విధంగా ఉండాలని, అత్యంత సమర్ధవంతంగా చాకచక్యంగా విధులు నిర్వహించాలన్నారు. ఇటు ఉద్యోగా బాధ్యతలు, ఇంటి బాధ్యతలను శక్తి వంచనే లేకుండా సమర్ధవంతంగా ముందుకు తీసుకెళుతున్న మహిళలు నిజంగా బలవంతులని చెప్పారు. అదే విధంగా పివికె 5 ఇంక్లైన్, అండర్ గ్రౌండ్ మైన్లో 10 మంది మహిళా అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకముందు కూడా సింగరేణిలో మహిళా సాదికారత వాతావరణం ఉంటుందని, సంస్థ ఉన్నతిలో మహిళా పాత్ర ఉన్నతమైనదిగా ఉండేలా నడుచుకోవాలని హితవు పలికారు.



# వ్యవసాయ రంగంలో డ్రోణ వినియోగంపై శిక్షణ కార్యక్రమం

**- వ్యవసాయ విస్తరణా అధికారి కొంగర వెంకటేశ్వరరావు**



**ఖమ్మం గాంధీ చౌక్ ప్రభాతవార్త మార్చి 11 :**
ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం రైతు వేదికలో వ్యవసాయ సాంకేతికత యజమాన్య సంస్థ ఆత్మ పథకం ద్వారా బుధవారం నాడు వ్యవసాయ రంగంలో రైతులకు డ్రోన్ల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని ఖమ్మం వ్యవసాయ విస్తరణాధికారి కొంగర వెంకటేశ్వరరావు ప్రారంభించి, డెమో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారీ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై, యాంత్రిక పరికరములు పై అవగాహన, మరియు రైతు మిత్ర సంఘాలకు సబ్సిడీపై దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రైతులు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెంచుకొని పురుగుమందులు, రసాయనకి ఎరువులు వాడకం తగ్గించుకోవాలని సాంప్రదాయతర వ్యవసాయంపై మక్కువ చూపించాలని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడును సాధించాలని సూచించారు. అలాగే ఉద్యానవన శాఖ అధికారి నగేష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు మరియు డ్రిప్పు పై సబ్సిడీ వివరాలు రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు అరుణకుమారి, అరుణ జ్యోతి, రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారులు బి. కిషోర్ బాబు, ఏన్కూర్ ఏవో నరసింహారావు, ఖమ్మం డివిజన్ ఏ ఈ వోలు దివ్య మానస, ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రావూరి సైదుబాబు, మరియు అడహ కమిటీ సభ్యులు ముప్పారపు బాలకృష్ణ, వడ్డేపూడి మల్లేశ్వరరావు మండలంలో రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రుల నిలదీత

**- జర్నలిస్టుల ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించండి**

**- టీయూడబ్ల్యూజే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్**



**ఖమ్మం మార్చి 11, ప్రభాతవార్త:**
దశాబ్ద తరబడి అపరిస్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లతో కూడిన జర్నలిస్టుల బృందం నిలదీశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జరిగిన అధికారిక కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు జర్నలిస్టుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దశాబ్దాలు తరబడి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, అనేక దఫాలుగా వినతిపత్రాలు విజ్ఞప్తులు, చేస్తున్న తీవ్ర కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల పట్ల తీవ్ర నిరక్ష్య ్యల్ల వైఖరి సరైంది కాదని, ఇప్పటికైనా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలపై సత్వరమే సమాలోచనచేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు అంశంలో కూర్చొని చర్చించి సమస్యను పరిష్కరించుకుందామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యు జే టి.జె.ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రాన్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సాయి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు పానకాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సుధాకర్, ఐజేయు నాయకులు గుండ్ల రాంబాబు, టీజేఎఫ్ నాయకులు మోహన్, తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్‌లో ఖమ్మం విద్యార్థి ప్రతభ

**- స్టేట్ టాపర్‌గా నిలిచిన నల్లి స్నేహిత్**

**- హైదరాబాద్‌లో అవార్డు అందజేత**





**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి11(ప్రభాతవార్త):**
ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబీఓ) నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థి నల్లి స్నేహిత్ స్టేట్ టాపర్‌గా నిలిచి ప్రతిభ చాటాడు. ఖమ్మంలోని ఎస్‌వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న స్నేహిత్ ఈ ఘనత సాధించాడు. గత నెలలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు అతడిని స్టేట్ టాపర్‌గా ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ కింగ్ కోటి లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐబీఓ చైర్మన్ రామకృష్ణ చేతుల మీదుగా స్నేహిత్ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు శివ బాలాజీతో పాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొని విజేతలకు అవార్డులు అందజేశారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి గత పది సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. స్టేట్ టాపర్‌గా అవార్డు అందుకున్న నల్లి స్నేహిత్‌ను ఎస్‌వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. స్నేహిత్ తండ్రి నల్లి శ్యాం ప్రసాద్ ఖమ్మం జిల్లాలో ప్రముఖ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు.

# ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల తనిఖీ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్లగూడెం గిరిజన బాలుర వసతి గృహాన్ని బుధవారం తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఉపాధ్యాయుల హాజరు పట్టిక సెలవుల నిమిత్తం ఎవరెవరు ఉన్నారో తనిఖీ చేశారు రోజువారి ఆహార దినచర్య పట్టికలో ఉన్న విధంగా అమలు చేస్తున్నారా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు మూత్రశాలలు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని ఆయన పరిశీలించారు రోజువారి ఆహార పదార్థాలు మరియు కూరగాయలు తాజాగా ఉన్నాయో లేదో అని స్టోర్ రూమును పరిశీలించారు వంటగది డైనింగ్ హాల్ను పరిశీలించి తగు సూచనలు అందించారు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఆశ్రమ పాఠశాల సిబ్బందికి సూచించారు అలాగే విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.




# అర్హులైన బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్ వినియోగించుకోవాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**

**ఖమ్మం వైద్య విభాగం, మార్చి11 (ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సిన్ (మహిళల్లో సర్వికల్ క్యాన్సర్‌ను నివారించడానికి) అర్హత గల బాలికలు వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు తెలిపారు. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్.పి.వి .(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించే వ్యాక్సిన్ ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ సేవలు ప్రస్తుతం జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం, వైరా, మధిర, నెలకొండపల్లి, తిరుమలాయపాలెం, కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నాయని తెలిపారు. ఈ వ్యాక్సిన్‌ను ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణంగా పబ్లిక్ హాలిడే రోజులు మినహా అన్ని రోజుల్లో వ్యాక్సినేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అర్హత కలిగిన బాలికలు తల్లిదండ్రుల సమక్షంలో, ఆధార్ కార్డు లేదా తల్లి ఆధార్ కార్డు తీసుకుని, ఉదయం అల్పాహారం లేదా భోజనం చేసిన తరువాత సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వ్యాక్సిన్ వేయించుకోవాలని ఇప్పటివరకు 446 మందికి టీకాలు వేయించారన్నారు. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో బీశిజు వ్యాక్సిన్ ఎంతో ప్రభావవంతమని, అందువల్ల అర్హత కలిగిన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# 23వ డివిజన్ సమీక్ష సమావేశం మైనారిటీ నాయకులు రబ్బానీ

**ఖమ్మం టౌన్. ప్రభాతవార్త మార్చి 11:**
23వ డివిజన్ సమీక్ష సమావేశం మైనారిటీ నాయకులు రబ్బానీ అధ్యక్షతన డివిజన్ అధ్యక్షులు మహమూద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేషన్ నాగండ్ల దీపక్ చౌదరి గారు , ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నర్సింహారావు గారు హాజరయ్యారు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో డివిజన్ బూత్ స్థాయి లో కమిటీలు వాటి ఆవశ్యకత పార్టీ పటిష్టత గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, 1 టౌన్ ఇంచార్జ ఖాదర్ బాబా, సయ్యద్ మెహరాజుద్దీన్, కొసూరి ప్రసాద్ ,ఖాదర్ బాబా , దొడ్డ రామారావు , నరసింహారావు, నీలవేణి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు మండలం కూనవరంగ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఈ సాయి తేజ , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాహుల్ రెడ్డి , ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కూనవరం సర్పంచ్ కోటం మనోజ్ కుమార్ , వార్డు సభ్యులు బర్ల శ్వేతన్ , శివచరణ్, కృష్ణవంశీ , గుండె



దేవ మడకం అనుష, లోకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, ఉపేందర్ శ్రీను డి . శ్రీను , పోలమూరి రాజు , మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య , త్రిమూర్తులు , పాల్వంచ శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం లక్ష్మణరావుకు డాక్టరేట్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12:**

మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావును గౌరవ డాక్టరేట్ వరించింది. ఈ నెల 10 న హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిరుదు అందజేశారు. ఈ డాక్టరేట్ ను చైర్మన్ ఫౌండర్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్, కో ఫౌండర్ రాయన్ మోర్గాన్ కైట్, కన్వీనర్ చేతుల మీదుగా అందజేసినట్లు,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడుస్తున్న మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్, మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎం ఈ ఆధ్వర్యంలో లక్ష్మణరావు చేసిన సేవలకు గుర్తించి డాక్టరేట్ అందజేసినట్లు అయన తెలిపారు. ఈ



సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని ఇందుకు మిత్రులు ఎంతో సహకారం అందించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గురుకులాల్లో హెల్త్ క్యాంప్‌లు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:**

మణుగూరు పీ హెచ్ సీ ఆధ్వర్యంలో బుధవారం మండలం లోని గురుకులాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ లోని ఏజీహెచ్ఎస్ గర్ల్స్, రాజీవ్ గాంధీ నగర్లోని ఎంజేపీటీబీసీ బాయ్స్, లంకమల్లారం లోని టి జి టి డబ్ల్యూ యు ఆర్ జే సిలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ సునీల్ హాస్టల్ లో పరిసరాలను , కిచెన్ ను, స్టాక్ రూమ్ లను, వాష్ రూమ్స్ పరిశీలించి తగు సూచనలు చేశారు.పిల్లలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛమైన నీటిని తీసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమం లో ప్రిన్సిపాల్స్ మహాలక్ష్మీ, రజనీ ,రాణి. వైద్య సిబ్బంది సత్తెమ్మ, రాంప్రసాద్, కృష్ణ, సౌభాగ్య, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:**

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న నాగవైష్ణవి అనే తండ్రి లేని విద్యార్థి పేదరికంతో బాధపడటం వలన స్కూల్ ఫీజు చెల్లించలేని విషయాన్ని తెలుసుకుని క్లబ్ సభ్యుడు చింతపల్లి రాంబాబు దాతృత్వంతో 4,500 స్కూల్ ఫీజు చెల్లించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మీరా హుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరావు, తల్లి లింగోజు స్వప్న, సింగరేణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, గంపల్లి దయాకర్,



క్లబ్ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధూమపానం ఆరోగ్యానికి హానికరం - వైద్యులు వేణు

**పినపాక,ప్రభాతవార్త,మార్చి 11:** ధూమపానం ఆరోగ్యానికి హానికరమని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వేణు తెలిపారు.జాతీయ ధూమపాన దినోత్సవ సందర్భంగా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు వేణు ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు వివరించారు. ధూమపానం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు,శ్వాసకోశ సమస్యలు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.ధూమపానం చేసే వ్యక్తితో పాటు వారి పక్కన ఉన్నవారికి సైతం అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని అయన హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం వలన చిన్నపిల్లలు,మహిళలు,వృద్ధుల ఆరోగ్యంపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన వివరించారు.కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ధూమపానం మానడం వలన శరీర ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు అనేక ప్రమాదకర వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడంతో మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని సూచించారు.

## నేడు మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సమావేశాలు

**- అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి**

**అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి 11;**



అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు తుమ్మలచెరువు గొంది గూడెం,అశ్వాపురం లలో నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్ తెలంగాణ వారి సౌజన్యంతో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సమావేశా లు ఏర్పాటు చేయబడుతున్నవని అశ్వాపురం సీఐ జి అశోక్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.మల్లెలమడుగు లో ఉదయం 10 గంటలకు తుమ్మలచెరువు పంచాయతీ లో మధ్యాహ్నం 12 గంటలకు,గొందిగూడెంలో మధ్యాహ్నం 2 గంటలకు,అశ్వాపురం లోసాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తామన్నారు.ఇట్టి కార్యక్రమాలలో మండలంలోని అన్ని శాఖల అధికారులు ,ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని,కావున ఆయా గ్రామాలలో యువత దీనిని వినియోగించుకొని హాజరై విజయవంతం చేయాలని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## కలెక్టర్‌ని కలిసిన రేషన్ డీలర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు కొడాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 11;**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వరరావు. ఈ నేపథ్యంలో జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు కొడాలి వెంకటేశ్వర రావు తెలిపారు కలెక్టర్ ని కలిసిన వారిలో పాల్వంచ రేషన్ డీలర్ నిమ్మలపూడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ను కలిసిన జంపన

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:**



భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు బుధవారం విశాఖపట్నంలోని వారి స్వగృహంలో కలిశారు. అనంతరం ఆయనకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంలో పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ తెలంగాణ మ భద్రాద్రి , కొత్తగూడెం పార్టీ పరిస్థితుల గురించి అడిగారని తెలంగాణలో బిజెపి రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని కైవసంచేసుకుంటుందని కార్యకర్తలు నాయకులు కష్టించి పనిచేయాలని సూచించారని ఆయన తెలిపారు.

## కన్నుల పండుగ గా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- అశేషంగా తరలివచ్చిన భక్త జనం**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 11:**



మొండికుంట గ్రామంలో శ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కమిటీ,బ్రహ్మోత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య,బాజాభజంత్రీ ల మధ్య తరలి వచ్చిన అశేష భక్తజన కోలాహలం తో,ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో ఉత్సవమూర్తులను ఆసీనులను చేసి అంగరంగ వైభవంగా కమనీయంగా కన్నుల పండుగ గా కల్యాణాన్ని నిర్వహించారు.అశేషంగా తరలి వచ్చిన భక్త జనవాహిని సమస్త లోకానికి ఆదర్శప్రాయుడైన ఆ సీతారాముల కల్యాణాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు. సీతారాముల కళ్యాణం నేపథ్యంలో భక్తులు ఉదయించే ఆలయానికి బారులు తీరారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటుచేసిన మహా అన్నదానంలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు బ్రహ్మోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయాన్ని ఖూనీ చేస్తున్న రెవెన్యూ అధికారి!

- కోర్టు తీర్పులను చెత్తబుట్టలో వేస్తారా?
- న్యాయస్థానం ఆదేశించిన కదలని రెవిన్యూ యంత్రాంగం!
- గిరిజన భూములపై "రియల్" మాఫియాకు రెవెన్యూ అండదండలు?
- ఇల్లందు తహశీల్దార్‌పై "తుడుం దెబ్బ" అగ్నిగర్జన

**ఇల్లందు, మార్చి 11, ప్రభాతవార్త:**









"కంచే చేను మేసిన చందంగా.. రక్షించాల్సిన చట్టమే ఆదివాసీల పాలిట భక్షకమవుతుంది." ఇల్లందు తహసిల్దార్ కార్యాలయం వేదికగా సాగుతున్న భూ దందా చూస్తుంటే, అక్కడ రాజ్యాంగం కన్నా "రియల్ మాఫియా" మాటే శాసనంగా మారిందనేది కండ్లకు కనిపిస్తోంది. ఉన్నత న్యాయస్థానాలు, ఆర్డీవో కోర్టులు స్పష్టమైన తీర్పులు ఇచ్చినా, తహసిల్దార్ కలం మాత్రం ముందుకు కదలడం లేదు. అధికారుల ఈ అంతుచిక్కని మోనం వెనుక "అక్రమార్కుల ఆశీస్సులు" ఉన్నాయా? లేక "నోట్ల కట్టల" మత్తు ఉందా? అని గిరిజన సంఘాలు నిలదీస్తున్నాయి.

**- 1/70కి తూట్లు.. ఆదివాసీల భూములకు ఎసరు!**

ఏజెన్సీ ప్రాంతంలో అడుగు తీసి అడుగు వేయాలంటే 1/70 చట్టం చుట్టూ తిరగాలి. కానీ ఇల్లందు మండలంలో మాత్రం ఈ చట్టం అభాసుపాలవుతోంది. విజయలక్ష్మీనగర్ సర్వే నంబర్ 588 విషయంలో కొత్తగూడెం ఆర్డీవో గారు 20/01/2025న (కేసు నెంబర్. 02/2020/వైఎల్డి) ఆదివాసీలకే భూమి చెందుతుందని తీర్పునిచ్చారు. కానీ, ఆ తీర్పు కాపీని తహసిల్దార్ గారు అటకెక్కించారు. పంచనామా ఎందుకు జరగడం లేదు? కోర్టు ఆర్డర్ చేతిలో ఉన్నా స్వాధీన ప్రక్రియ ఎందుకు ఆగిపోయింది? రాత్రికి రాత్రే జేసీబీలతో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ కళ్లు ఏం చేస్తున్నాయి?

**- అక్రమార్కులకు "రెడ్ కార్పెట్".. ఆదివాసీలకు "కన్నీటి పర్యంతం"**

పూనెం అనసూర్య వంటి నిరుపేద ఆదివాసీల పొట్ట కొట్టి వారి భూములను ఆక్రమిస్తుంటే అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. అక్రమదారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని తీర్పులు ఉన్నా, వాటిని బుట్టదాఖలు చేయడం తహసిల్దార్ బరితెగింపునకు పరాకాష్ట అని ఆదివాసీ నేతలు మండిపడుతున్నారు.

**- "మా భూమి మీదకు అక్రమార్కులు వస్తే చూస్తూ ఊరుకోం!"**

"అధికారుల మొండి వైఖరి వల్ల ఆదివాసీల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. కోర్టు తీర్పులను బేఖాతరు చేసే హక్కు తహశీల్దార్‌కు ఎవరిచ్చారు? మా భూములు మాకు దక్కే వరకు ఇల్లందు గడ్డపై పోరాటం ఆగేది లేదు. అవసరమైతే ఢిల్లీ మానవ హక్కుల కమిషన్ గడప తొక్కుతామని, కానీ అక్రమార్కులకు మాత్రం లొంగమని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొగ్గెల రామస్వామి స్పష్టం చేశారు.

**- ముట్టడికి సిద్ధమైన ఆదివాసీలు అధికారుల గుండెల్లో దడ!**

నేటి నుంచి ఇల్లందు తహసిల్దార్ కార్యాలయం ముట్టడికి ఆదివాసీలు వేల సంఖ్యలో తరలివస్తారు. న్యాయం జరగకపోతే కార్యాలయాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరిస్తున్నారు.ఆర్డీఓ తీర్పు ఇచ్చిన ఎల్టిఆర్ కేసు భూములను యుద్ధ ప్రాతిపదికన స్వాధీనం చేసి ఆదివాసీలకు అప్పగించాలి. అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. గిరిజన వ్యతిరేక ధోరణి అవలంబిస్తున్న అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపి సస్పెండ్ చేయాలి."అడవి బిడ్డల ఆవేదన అరణ్య రోదన కాదు.. అది రాజ్యాంగం ఇచ్చిన హక్కుల గర్జన!"




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల నగారా

**- బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే**

**ఇల్లందు అర్బన్, మార్చి 11, ప్రభాతవార్త:**



ఇల్లందు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తయినట్లు సహాయ ఎన్నికల అధికారి దంతాల ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పదవులకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులుఅధ్యక్ష పదవి: భూక్య రవికుమార్ నాయక్, కీర్తి కార్తిక్. ఉపాధ్యక్ష పదవి వల్లభనేని అరుణ.ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ దొర, ఎస్ కే యం డి కాసిం.జాయింట్ సెక్రటరీ, సిహెచ్ నవీన్ కుమార్కోశాధికారి, సపవత్ బన్సీలాల్.ఈ నెల 26032026న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 50 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారని, ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ బూత్‌లోకి సెల్ ఫోన్లను అనుమతించబోమని స్పష్టం చేశారు.

# పాఠశాలలో వైద్య శిబిరం

**టేకులపల్లి మార్చి 11 ప్రభాతవార్త :**



కోయగూడెం ఆశ్రమ పాఠశాల లో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న దృశ్య పరీక్ష సమయాలలో పిల్లలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు పాఠశాల వంటశాల స్టోర్ రూమ్ సందర్శించి శుభ్రత పరిశుభ్రత కూరగాయలను పరిశుభ్రంగా కడిగిన తర్వాతే వంటలకు ఉపయోగించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ మండల ఎంపీడీవో మల్లీశ్వరి ఆరోగ్య విస్తరణ అధికారి దేవ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

**టేకులపల్లి మార్చి 11 ప్రభాతవార్త :**

టేకులపల్లి గ్రంథాలయానికి నవ లిమిటెడ్ పాల్వంచ వారు పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా పుస్తకాల వితరణ చేశారు ఈ కార్యక్రమానికి టేకులపల్లి ఎమ్మార్వో వీరభద్రం సర్పంచ్ బోడా బాలునాయక్ పాల్గొని టేకులపల్లి గ్రంథాలయానికి పెద్ద మనసుతో పుస్తకాల విత్తరణ చేసిన నవ లిమిటెడ్ కి అభినందించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఉప సర్పంచ్ ఏ.వసంత, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న దిండిగల దంపతులు

**ఇల్లందు, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పెళ్లిరోజును పురస్కరించుకొని బుధవారం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు దిండిగల కుటుంబ సభ్యులతో హాజరైన దిండిగాల రాజేందర్ దంపతులను ఆప్యాయంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరిని పలకరించారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ ను తన పెళ్లిరోజు కలవడం సంతోషంగా ఉందని, తన జన్మ ధన్యమైనదని, కారణజన్ముడు నాకు దైవ సమానులైన తెలంగాణా జాతిపిత, తెలంగాణా



తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తనను ఆప్యాయంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపి, ఉద్యమం నాటి విషయాలను గుర్తుచేయడం నా జన్మలో మర్చిపోలేని విషయమన్నారు. తనపై ఇంతగా అభిమానాన్ని చూపిన కేసీఆర్ ను నేను, నా కుటుంబ సభ్యులు ఆజన్మాంతం రుణపడి ఉంటామని, మరల కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేవరకు అవిశ్రాంతంగా పార్టీకి సేవ చేస్తానని స్పష్టం చేశారు.

# పుష్కర ఘాట్ ప్రతిపాదిత స్థలం పరిశీలన

**అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి 11:**

గోదావరి పుష్కరములు2027 పురస్కరించుకుని నూతనంగా ప్రతిపాదించిన పుష్కర ఘాట్ ప్రతి పాదిత స్థలం ను ఎం వీరస్వామి (సహాయ కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఖమ్మం జిల్లా ),అసిస్టెంట్ ఇంజనీర్ పి.వెంకట రమణ బి. శ్రీనివాసరావు పుష్కర ఘాట్ ని పరిశీలించారు.ఈ సందర్భంగా నెల్లిపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ యం. రామకృష్ణ అధికారులతో మాట్లాడుతూ పుష్కరాల సందర్భంలో భక్తుల సౌకర్యాలకు,వసతులకు సంబంధించిన అంశాలు చర్చించారు.



# వెంకటాపురంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి11:** వెంకటాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ మడకం మూలమ్మ ఆధ్వర్యంలో వెంకటాపురం లోని ప్రధాన రహదారుల వెంబడి రోడ్డుకు ఇరువుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీ క్లీనింగ్ చేశారు.డ్రైనేజీ వ్యవస్థ లేని దగ్గర నూతన డ్రైనేజీని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ రసూల్ బి, కార్యదర్శి కోడి నరేందర్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కోర్స వారి ఓణీల అలంకరణ వేడుకలో రేగా కాంతారావు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 11;**

గొందిగూడెం గ్రామంలో బుధవారం కోర్స నరసింహారావు సావిత్రి దంపతుల కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి, సర్పంచ్ కలేటి నరసింహారావు, బుర్ర శీనుబాబు, మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,పర్షిక సూరిబాబు, వర్షా శివ, పాయం కామరాజు, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా

**దమ్మపేట, మార్చి 11 ప్రభాతవార్త:**



ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని పంచాయతీ పాలకవర్గం పేర్కొంది. బుధవారం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ పరిధిలో గల 7 మంచి నీటి ట్యాంకులలో పేరుకుపోయిన పూడికను తీయించి, బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నీటిని వృథా చేయకుండా, పొదుపుగా వాడుకోవల్సిన మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ నీటిని కాపాడుకునేందుకు వారి వంతు ప్రయత్నం చేయాలని అన్నారు. నీటి పొదుపు పట్ల మరింత బాధ్యతగా ఉండాలని సూచించారు. నీటి సరఫరా అంతరాయం రాకుండా ప్రతీ నెల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయిస్తున్నామని పంచాయతీ పాలక వర్గ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డుసభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, మార్చి 11 ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దమ్మపేట ఆరోగ్యకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపుల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయడం ద్వారా జబ్బులను ముందుగానే గుర్తించిమెరుగైన వైద్యం తగిన సలహాలు అవసరమైన మందులు ఇవ్వడంతో పాటు తీవ్రత ఎక్కువ ఉన్న కేసులను పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి అవగాహన కల్పించడం, గర్భిణీలు చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్య వివరాలు పరిశీలించి తగిన వైద్యం అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఉచిత క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్రమంలో సమయానికి వైద్యులు అందుబాటులో లేనందున ఆగ్రహం వ్యక్తం చేసి విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, టౌన్‌అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేట ఏరియా వైద్యశాల రికార్డ్

### అయిదు గంటల్లో అయిదు సాధారణ కాన్పులు

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి సిబ్బంది అయిదు గంటల్లో అయిదు సుఖ ప్రసవాలు చేసి రికార్డ్ నెలకొల్పారు. వీరిలో ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తల్లి బిడ్డ అందరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి 12 నుంచి నేడు తెల్లవారు జామున 5 గంటలలోపుఈ సాధారణ కాన్పులు జరిగాయి అని వైద్యులు తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి మాట్లాడుతూ సాధారణ కాన్పులకుఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇక్కడ రోగులకు ప్రభుత్వ సేవల మీద నమ్మకంకలిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో సురక్షిత సుఖప్రసవాలు కోసం 80 కిలోమీటర్‌ల దూరంలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వ్యయ ప్రయాసలోర్చి గర్భిణి స్త్రీలు వారి కుటుంబ సభ్యులు వెళ్లేవారని, కానీ ఇప్పుడు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డిసిహెచఎస్ రవి బాబుల సహాకారాలతో 24 గంటల ప్రసూతి వైద్యుల పర్యవేక్షణ, ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డులలో ఏసీ సౌకర్యం, ఇతర మోలిక వసతులుఉన్నాయన్నారు. దీంతో గర్భిణిలు స్థానిక ఆసుపత్రి లోనే ప్రసవాలకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్యురాలు డాక్టర్ మోనిక, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ ఆశ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్ వీర కుమారి, ఎఎనఎం సుజాత, పిసి అనూష తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రతిభా పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**



గోదావరి తెలుగు ప్రతిభాపరీక్షలో అశ్వారావుపేట కాంప్లెక్సు లోని పలు పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి టాపర్స్ గానిలిచారు. తరగతి వారీగా తెలుగు విషయాంశంలో నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. 5వ తరగతిలో పేరాయిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని నార్లపాటి ఐశ్వర్య, పియస్ అశ్వారావుపేట విద్యార్థి సాయిల లక్కీ ప్రశాంత్ తెలంగాణ రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకును సాధించగా బిసికాలనీ పాఠశాలకు చెందిన జ్ఞానేష్ ద్వితీయ ర్యాంకును పొందారు. 6వ తరగతిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అశ్వరావుపేటకు చెందిన విద్యార్థిని అమీసాఫాతీమా, 7వ తరగతిలొ కె.మైథిలి ప్రథమ ర్యాంకును పొందితే 6వ తరగతికి చెందిన కె.తేజారాంచరణ్, 7వతరగతికి చెందిన జి.భవ్యశ్రీ లు ద్వితీయ ర్యాంకులను పొందారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభను సాధించడం సంతోషంగా ఉందని కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు త్వరలో టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జరిపే అభినందన సభలో బహుమతులు అందించనున్నట్లు సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు తెలిపారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులుదుర్గయ్య, పుల్లయ్య, రమాదేవి, గిరిబాబు, హరిబాబు, చలపతిరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి




**అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**

కార్మికులకు నష్టంగా ఉన్న లేబర్ కోడ్ లను కేంద్రం ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో దానిని అమలు చేయబోమని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. బుధవారం సిఐటియు మండల కమిటీ సమావేశం కే భారతి అధ్యక్షతనజరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మిక శాఖ యజమానుల శాఖగా కాకుండా కార్మికుల పక్షాన నిలిచే శాఖగా ఉండాలని అప్పుడే కార్మికులకున్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటే కార్మికుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారవుతుందని అన్నారు. లేబర్ కోడ్ ల అమల వల్ల కార్మికుల హక్కులకు భంగం కలుగుతుందని శ్రమ దోపిడీ పెరుగుతుందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే లేబర్ కోడ్ లు అమలు చేయబోమని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేస్తేనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నరసింహారావు, విష్ణుకుమారి, ఏసు, దేవి, భూదెమ్మ పాల్గొన్నారు.

## బాలుర వసతి గ హాన్ని తనిఖీ చేసిన అధికారులు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల గిరిజన గురుకుల ఆశ్రమ బాలుర వసతిగ హాన్ని మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓలు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ ను పరిశీలించి పాఠశాలలోని రికార్డులు పరిశీలిన చేసి, అనంతరం మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించి వారి ఆరోగ్యానికి దోహద పడాలి అని విద్యార్థులుఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారు అని అన్నారు. విద్యార్థులకు మెన ప్రకారం భోజనం అందించకపోతే చర్యలు తప్పవని అన్నారు. మెనూ ప్రకారం భోజనం అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఎడి, ఎంపిడిఓ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చు



**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

కష్టపడి చదివితే మంచి ఫలితాలను సాధించవచ్చని పదోతరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. త్వరలో ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు సందర్భంగా మండలంలోని పార్కల గండి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, పెద్ద గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల, మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు చదివిన పాఠాలను పునర్వమర్శ చేసుకుంటూ సమయపాలనతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. పరీక్షలు రాసే అప్పుడు భయపడకుండా ధైర్యంగా రాయాలని తెలిపారు. కష్టపడి చదివితే లక్ష్యాలను అధిగమించవచ్చని తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు సాధించవచ్చు అన్నారు. ఉపాధ్యాయులు పరీక్షల సమయంలో విద్యార్థులపై ప్రత్యేక ప్రణాళిక ద్వారా 100 ఉత్తీర్ణులు సాధించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.

## మైక్ సెట్ వితరణ

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



:మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో అభ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీకి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు మైక్ ను వితరణగా అందించారు. అభయా ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు, హనుమాన్ చాలీసా, సత్సంగం చేయుట కొరకు మైక్ సెట్ లేదని కమిటీ సభ్యుల ద్వారా తెలుసుకున్న దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ దాతల సహాయ సహకారాలతో మైక్ సెట్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దానధర్మ చారిటబుల్ ట్రస్టు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మూడు ఇసుక లారీల పట్టివేత

**అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**



అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్న మూడు ఇసుక లారీలను పోలీస్‌లు బుధవారం పట్టుకున్నారు. తెల్లవారుజామున సుమారు ఐదు గంటల సమయంలో ఏపిలోని కొవ్వూరు ర్యాంప్ నుండి అశ్వారావుపేట వైపు తరలిస్తున్న మూడు ఇసుక లారీలను పోలీస్‌లు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. మూడు ఇసుక లారీలను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ శాఖకు అప్పగించారు.

## రెస్టారెంట్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట పట్టణంలోని ఖమ్మం రోడ్ లో ఉన్న పలు రెస్టారెంట్లను మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ల నిర్వహకులు పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తిరిగి ఉపయోగించి వినియోగదారులకు విక్రయించరాదని అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిపిఎస్ వి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతికి సర్పంచ్ కార్యదర్శులదే భూమిక

**ఈ నెల చివరి నాటికి 70శాతం గృహ ప్రవేశాలు పూర్తి చేయాలి**

**మొదలుకాని ఇళ్ళు రద్దు చేసి కొత్తవారికి అవకాశం**

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

కొణిజర్ల మార్చి 11ప్రభాత వార్త :



గ్రామాల అభివృద్ధి ప్రగతిలో సర్పంచ్ లు కార్యదర్శులదే ప్రధాన భూమిక, బాధ్యతని స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. లింగగూడెం రైతు వేదికలో బుధవారం కళ్యాణ లక్ష్మీ ౖ షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని నిధులు అవసరమైతే అలసత్వం వహించే అధికారులను ఉపేక్షి ంచేది లేదని గౌరవంగా సాగనంపటం జరుగుతుఃదని హెచ్చరించారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కలిగిందని సర్పంచ్ లందరూ బాధ్యతగా వ్యవహరించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇళ్ళు అందుతాయని ఏప్రిల్ లో రెండో విడత కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 నాటికి 70 శాతం ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశాలు జరగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలున్న రైతుల జోలికి ఫారెస్ట్ అధికారుల వద్దని రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ అరుణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, ట్రాన్స్కొ డి రమేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## వైరా మున్సిపల్ కార్యాలయంలో ప్రజా మరుగుదొడ్ల శుభ్రత కార్యక్రమం

వైరా టౌన్ మార్చి 11 (ప్రభాతవార్త)



ప్రభుత్వం చేపట్టిన 99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైరా మున్సిపల్ కార్యాలయం పరిధిలోని ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని శానిటేషన్ సిబ్బందితో కలిసి పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఉపయోగించే ప్రజా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా పరిశుభ్రతను కాపాడడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## వైరా మండలం లో పశువైద్య మాసోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వైరా రూరల్, మార్చి 12, ప్రభాత వార్త



వైరా మండలం లోని తాటిపూడి గ్రామం లో పశువైద్య మాసోత్స వాన్ని వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం ప్రారంభించారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కు టీకా లు వేశారు. ఈ కార్యక్రమం నేటి నుండి ఏప్రిల్ 10 వ తేదీ వరకు అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని మండల పశు వైద్యాధికారి మానికొండ రాకేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు,పశుపోషకులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కు ప్రాధాన్యత నిస్తూ పశు వైద్య మాసొత్స వం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఎంపిడిఓ సక్రియా గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు పశు వైద్య సిబ్బంది,గోపాలమిత్ర లు శీలం వెంకట నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనకు ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కారేపల్లి మార్చి 11 ప్రభాతవార్త



మహిళనైన నన్ను పలు రకాలుగా, ఇబ్బందులకు, గురి చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని చీమలపాడు గ్రామానికి చెందిన మాలోత్ ఉమాదేవి బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కారేపల్లి లో బుధవారం ఆమె మాట్లాడుతూనా భర్త గత ఏడు సం.ల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందారన్నారు . తనకు ఇద్దరు కుమారులు, ఉన్నారని నా భర్తకు వారసత్వ వాటా భాగంగా మూడు ఎకరముల భూమి వచ్చినట్లు తెలిపారు. దానిలో నేను నా భర్త మరణం తరువాత కుటుంబ అవసరాల నిమిత్తం ఒక ఎకరం ఇద్దరికి విక్రయించినట్లు తెలిపారు. మిగిలిన రెండు ఎకరముల భూమి నా అనుభవంలోనే ఉన్నదన్నారు. అయితే నా పేరుతో ఒక ఎకరమునకు మాత్రమే పాసుపుస్తకం నేను ఇదే గ్రామంలో ఉన్న ఇతరుల వద్ద మరో రెండు ఎకరాలు కొనుగోలు చేయగా పాసుపుస్తకంలో నమోదు చేశామన్నారు. తన.నాలుగు ఎకరముల భూమిలో వ్యవసాయం చేయించుకుంటు ప్రస్తుతం మొక్కజొన్న పంట సాగు చేసినట్లు తెలిపారు దానికి అవసరమైన నీళ్ళ కొరకు నేను బోరు వేసుకొనుటకు ప్రయత్నించగా మాలోత్ బా వ్ సింగ్ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై తన కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి పోలీస్ స్టేషన్లో వివరణ అడగ్గా కేసును విచారిస్తున్నట్లు తెలిపారు.

## నూకలంపాడు గ్రామంలో వైభవంగా రక్షణ గిరి పుణ్యక్షేత్ర మహోత్సవం

**హాజరైన ఖమ్మం పీఠాధిపతి సగిలి ప్రకాష్**

ఏన్కూరు, మార్చి 11, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని నూకాలంపాడు గ్రామంలో రక్షణ గిరి పుణ్య క్షేత్ర మహోత్స వములు మంగళవారం రాత్రి వైభవంగా జరిగాయి. స్థానిక విచారణ గురువులు ఫాదర్ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్స వములకు ముఖ్యఅతిథిగా ఖమ్మం పీఠాధిపతి సగిలి ప్రకాష్ హాజరయ్యారు. రక్షణగిరి వ్యవస్థాపకులు స్వర్గీయ వడ్డే అప్పారావు విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.గత కొన్నేళ్లుగా ఈ ఉత్స వాలను అం గరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో పీఠాధిపతి ప్రకాష్ క్రైస్త వుల సోదరులకు ఉపవాసం యొక్క ప్రాముఖ్యతను తెలియ జేశారు.అనం తరం ఆయనకు విచారణ గురువులు శాలువాలతో సన్మానించి సత్కరించా రు.నూకలంపాడు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల క్రైస్తవ సోదరులు ఈ మహోత్స వంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రక్షణగిరి డైరెక్టర్,విచారణ గురువులు నరిశెట్టి సతీష్,స్థానికులు వడ్డే శ్రీని వాసరావు,వడ్డే వెంకటేశ్వరరావు,విచారణ గురువులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

## అభివృద్ధి పనులలో భాగస్వాములు కావాలిగ్రామ సర్పంచ్ వడ్డే సులోచన

కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ అభివృద్ధిలో రాజకీయాలకతీతంగా అందరూ భాగస్వాములు కావాలని కొత్త కమలాపురం గ్రామ సర్పంచ్ వడ్డే సులోచన వడ్డే సులోచన అన్నారు. మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామపంచాయతీలో బుధ వారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా పంచాయితీ కార్యదర్శి ఎన్ వి నరసింహారావు ఆధ్వర్యంలో మంచినీళ్ల ట్యాంకు శానిటేషన్ పాఠశాలలో పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో అంతర్ రహదారులకు సిసి రోడ్లు విద్యుత్తు మంచినీటి సౌకర్యం డ్రైనేజీ సౌకర్యం ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా చూస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సమ కోరుతుందన్నారు. పంచాయతీ ట్రాక్టర్లో చెత్తాచెదారం వేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక మేరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం

వైరా టౌన్ మార్చి 11 (ప్రభాతవార్త)




ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూములు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైరా మండలానికి చెందిన 4 గురు,వైరా టౌన్ 2 భూధాన్ బాధితులకు బుధవారం వైరా తాసిల్దార్ కార్యాలయం నందు తాహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సక్రియ, మున్సిపల్ కమిషనర్ గురులింగం ఇదిరమ్మా ఇల్లు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగుమట్ల గ్రామంలో భూమి కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో వైరా మండలంలో మున్సిపాలిటీలో కలిపి ఆరుగురు లబ్ధిదారులు గుర్తించడం జరిగింది. వారికి ఎక్కడ స్థలమున్న ఆధార్ కార్డు ప్రకారం అక్కడ వారికి ఇల్లు కట్టుకో వడానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కొత్త లింగాల ఏఈ శ్రీనివాసులు

కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ గోవింద్రాల ఫీడర్ లోని గోవింద్రాల,గోవిం ద్రాల బంజర గ్రామాలకు గురువారం ఉ దయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుందని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు బుధవారం తెలి పారు.ఈ విషయాన్ని గృహ వినియోగదా రులు,వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరిం చాలని కోరారు.చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మర మ్మత్తులు ఉన్నం దున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

# కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పాలన...

**- ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**



**సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులమతాలకు అతీతంగా పాలన అందిస్తున్నారని దీనిలో భాగంగా పవిత్ర ముస్లింల పండగ అయిన రంజాన్ సందర్భంగా పేద కుటుంబాల వారికి రంజాన్ తోఫా కిట్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద బుధవారం పంపిణీ చేశారు.సత్తుపల్లి పట్టణం పాత సెంటర్ లోని పెద్ద మసీదులో జరిగిన రంజాన్ తోపా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముస్లిం సోదర, సోదరీమణులు జరుపుకునే పవిత్ర రంజాన్ పండగకు ప్రభుత్వం తరఫున పేద కుటుంబాల వారికి ఈకిట్లు అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో క్రిస్టమస్ కు క్రిస్టియన్లకు క్రిస్మస్ కిట్లు, దసరా పండక్కు మహిళలకు బతుకమ్మ చీరలు ఇల అన్నీ కులాల వారికి మతాల వారికి ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ కుందూరు లక్ష్మి ,మున్సిపల్ చైర్ పర్సన్, రిహన కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, పలువురు కౌన్సిలర్సు, ముస్లిం కుటుంబ సోదరులు, మహిళలు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# బీసీ నాయకులకు పలు పదవుల నియామక పత్రాలు అందజేత..

**- బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయాలి..**

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్...**



**సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని ఏంసూర్ రోడ్ లో నియోజకవర్గ సంఘ కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పలువురు బీసీ నాయకులకు పలు హోదాలతో గల నియామక పత్రాలను అందజేశారు. పలు హోదాల్లో నియామకమైన బీసీ నాయకులు బీసీ సంఘం యొక్క బలోపేతానికి కృషిచేసి అందరూ ఐకమత్యంగా ఉండి బీసీల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బిసి నాయకులకు జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ దిగువ తెలిపిన వారికి వివిధ హోదాల్లో నియమించి నియామక పత్రాలను శ్రీనివాస్ అందజేశారు.సత్తుపల్లి టౌన్ కి చెందిన పయళ్ళ సాయి శ్రీనివాస్ ని బీసీ కళ మండలి ఖమ్మం జిల్లా అధ్యక్షుడి గా, పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన కోమటి తిరుమలరావు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా , సత్తుపల్లి కి చెందిన కందుకూరు మరేశ్వరరావు ని యువజన సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియామక పత్రాలను అందచేశారు.అనంతరం నూతనంగా పదవులు స్వీకరించిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారిని సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ భాష, పలువురు,కౌన్సిలర్స్ తో పాటుగా వివిధ సంఘుల నాయకులుఅభినదించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దూస్సా వెంకటేశ్వర్లు , రజక సంఘం రాష్ట్ర నాయకులు తెలగారపు అప్పారావు,రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడనాగభూషణం,గౌతమ్, పామర్తి నాగేశ్వరరావు గౌడ్ , కొనపాగల శ్రీను,వెంకటాచారి లతో పాట్టుగా వివిధ సంఘుల నాయకులు,యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి



**కల్లూరు, మార్చి 11,ప్రభాతవార్త:**
పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు పదవ తరగతికి అవసరమైన పరీక్ష సామాగ్రిని ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి పద్మ సమక్షంలో విద్యార్థినీలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ మిత్రుల సహకారంతో మంచినీటి కొరకు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని పెడకంటి స్థానిక వ్యాపారవెత్త చారుగుండ్ల సందీప్ ప్రకటించడం జరిగిందని అందులో భాగంగా జెఎస్ఆర్ ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు పాఠశాలకు బీరువాను సమర్పించారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరము పాఠశాల అభివృద్ధి కొరకు 12 వేల రూపాయలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పి. పద్మ మాట్లాడుతూ సేవా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల సిబ్బంది, పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్ సాహెబ్ సంఘ భాద్యులు బోబోలు శ్రీనివాసరావు, పఠాన్ రహీం తదితరులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టెన్త్‌లో మంచి మార్కులు సాధించాలి...

**- విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**



**సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త:**
ఈనెల 13వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కు లు సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు విద్యార్థులను కోరారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకుఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ లను ఉచితంగా ఎమ్మెల్యేఅందించారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరీక్షల ప్యాడ్లను ఉచితంగాపెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గం లోని పదవ తరగతి పరీక్షలు కు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచి మార్కులతో పాస్ అవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందం విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమం ఎంఈఓ ఎన్ రాజేశ్వర్ రావు, గ్రామ కార్యదర్శి రాజగోపాల్,ఉపసర్పంచ్ రాధ కృష్ణ, మాజీ ఎంపీపీ చల్లారి వెనకేశ్వరరావు, కిసాన్ అధ్యక్షులు కంచర్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు ఉమా, కిలారి కేశవరావు, కిలారి వెంకటేశ్వర రావు, యూత్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్ బాబు,వార్డ్‌మెంబెర్స్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




# హెచ్‌పివి వ్యాక్సిన్‌ను వినియోగించుకోండి...

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవరావు..**

**సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణావత్ విజయ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు బుధవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి మహిళా సాధికార దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా నిరోధించే హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాల బాలికలకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా 95 నిరోధిస్తుందని కాబట్టి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ప్రైవేటు హాస్పిటల్ లో దీని విలువ 7000 నుంచి పదివేల రూపాయలు వరకు ఉంటుందని ఇంత విలువైన టీకా మందులను తమ పిల్లలకు ఏపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏరియా సూపర్డెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్ ,సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీ ృనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ సాయి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆచంట నాగస్వామి, పట్టణ కార్యదర్శి జోనబోయిన కార్తీక్, జోనబోయిన అరుణ ,సీనియర్ నాయకులు మన్నెని నరసింహమూర్తి, ఆచంట సుబ్రహ్మణ్యం, మండల నాయకులు డాక్టర్ పెద్దిరాజు, పెద్ద సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త:** వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామం లో నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలను స్వయంగా లబ్ధిదారులు నిర్మించుకున్నారు. అట్టి గృహాలనుఅమ్మపాలెం గ్రామం లో పుచ్చా రమేష్, నాగమణి లు నిర్మించుకోగా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు బుధవారం ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద వారి ఇంటి కళ నెరవేర్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ల కి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ మాణిక్యరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి , గ్రామ సర్పంచ్ పెద్ద గౌండ్ల ప్రసన్న, కాంగ్రెస్ నాయకులు కాంతారెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఎర్రా సత్యం, అట్లూరి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.



## బియ్యం నిల్వలలో తగిన జాగ్రత్తలు పాటించాలి

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి**

నేలకొండపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త): గిడ్డంగుల లోని బియ్యం నిల్వల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు.బుధవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నందు గల గిడ్డంగుల లోని సివిల్ సప్లయిస్ బియ్యం నిల్వలను ఆయన ఆకస్మికంగా



సందర్శించి తనిఖీ చేశారు.గిడ్డంగులలో నిల్వ చేస్తున్న సన్న బియ్యాన్ని ఆయన పరిశీలించి, వాటి నాణ్యతను, నిల్వలను, ముఖ్యంగా రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సిన బియ్యం సరిగ్గా ఉందా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం, ఇటీవల ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన కోర్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి అభినయ్ ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, మండల కాంగ్రెస్ నాయకులు నంబూరి రామారావు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ కోడిరెక్కల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 56 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కిట్ లు అందజేత

నేలకొండపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త): పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీయఫ్ రేగూరి హనుమంతరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు వి.ఎన్ దోసపాటి కల్పన, జోన్ చైర్మన్ వి.ఎన్ కేసీజీయఫ్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు క్లబ్ విజిటింగ్ సందర్భంగా ఎగ్జామ్ ప్యాడ్స్, కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు బాగా ప్రిపేర్ అయి జిల్లా, రాష్ట్ర స్థాయిలో నెంబర్ వన్ పొజిషన్లో ర్యాంకులు సాధించాలని ఆయన చెప్పారు. పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి రూ. 10,వేలు, సెకండ్ వచ్చిన వారికి రూ.5వేలు, థర్డ్ వచ్చిన వారికి రూ.3వేలు వాసవి క్లబ్ తరఫున అందజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోపగాని రమేష్, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు వంగవేటి పవన్ కుమార్, రాయపూడి రోహిత్, లింగం యలమంద, కొల్లి అన్నపూర్ణ, సింధు, ప్రమీల, భాను, ఈశ్వరి, రాంబాయి, వెంకటమ్మ, సుప్రజ, కోటేశ్వరరావు, వినోద్, వాసవి క్లబ్ ప్రతినిధులు కొత్త కరుణ, అత్తులూరి నాగలక్ష్మి, సుబ్బయ్య, దోసపాటి వెంకటేశ్వరరావు, దేవరశెట్టి స్రవంతి, దోసపాటి కళ్యాణి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసల అభినందనలు

నేలకొండపల్లి మార్చి 11 ప్రభాతవార్త: ఈ ఏడాదిలో అక్రమ మద్యం రవాణా, ఇతర ఎక్సైజ్ నేరాల నియంత్రణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందికి రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నగదు రివార్డులను ప్రకటించింది. ఈ మేరకు విధులను సక్రమంగా నిర్వహించినందుకు గాను నేలకొండపల్లి ఎక్సైజ్ సిబ్బందికి రూ. 8వేల నగదు రివార్డును రాష్ట్ర ఎక్సైజ్



ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్ అవాజ్ ఖాసీం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.రివార్డు అందుకున్న వారిలో నేలకొండపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్, ఎస్సై లత, సిబ్బంది పి. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ వి. వెంకటేశ్వర్లు, ఎస్. బలరాం, జె. రామారావు ఉన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, జిల్లా ఎక్సైజ్ అధికారి నాగేందర్ రెడ్డి రివార్డు అందుకున్న ఎక్సైజ్.అధికారులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది నేలకొండపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 28 కేసులు, 29 వ్యక్తులు ఉన్నారు. అలాగే, జప్తు చేసిన వాటిలో36.5 లీటర్లు ఐడి లిక్కర్,340 లీటర్లు ఎఫ్‌జె వాష్,22,570 కిలోల నల్ల బెల్లం,245 కిలోల పటిక,190.35 లీటర్లు ఐఎంఎల్,56.35 లీటర్లు బీరు ఉన్నాయి. అంతేకాక, 8 వాహనాలు స్వాధీనం,ముగ్గురు వ్యక్తుల పై బైండోవర్ కేసులు,ఇద్దరి పై ఉల్లంఘన కేసులు నమోదు,రూ.30వేలు ఉల్లంఘన జరిమానాలు వసూలు చేసినట్లు వారు చెప్పారు. అక్రమ మద్యం తయారీ, రవాణా విక్రయాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు.

## బచ్చోడు ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు..

**అలరించిన విద్యార్థులు చేపట్టిన నృత్యాలు**

తిరుమలాయపాలెం, మార్చి 11(ప్రభాత వార్త) మండల పరిధిలోని బచ్చోడు గ్రామం ఉన్నత పాఠశాలలో బుధవారం



10వ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ (వీడ్కోలు) వేడుకలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పాఠశాలలో జూనియర్లు, ఉపాధ్యాయులు సీనియర్లకు జ్ఞాపకాలను గుర్తుచేస్తూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు. పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందరినీ అలరించాయి.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసి,రాబోయే పరీక్షలకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ దేవేందర్, బి. లక్ష్మయ్య, శ్రీహరి, షర్మిల విజయ్ చందర్, జ్యోతి, వసంత, వెంకటేశ్వరరావు, శ్యామ్ చంద్రకళ, స్వాతి, శ్రీనివాస్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి గ్రామంలో రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు...

**తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం: ఏవో సీతారామరెడ్డి.**

తిరుమలాయపాలెం, మార్చి 11(ప్రభాత వార్త) మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామ రెడ్డి, పామాయిల్ సాగును ప్రోత్సహించడం కొరకు బుధవారం వెన్ను వెంకటేశ్వర్లు పామాయిల్ తోటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పామాయిల్ సాగుతో కలిగే అధిక లాభాలు, ప్రభుత్వం అందించే సబ్సిడీలు, మరియు డ్రిప్ పరికరాల గురించి రైతులకు వివరించారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడితో అధిక లాభాలు వస్తాయని వారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా పలన ప్రగతి ప్రణాళిక ప్రాంతంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత.

**గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్ బోడ మంజు రవి.**

తిరుమలాయపాలెం, మార్చి (ప్రభాత వార్త) తిరుమలాయపాలెం మండలం పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో బుధవారంప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా



మహమ్మదాపురం గ్రామ పంచాయతీలో పరిసరాలను శుభ్రపరిచారు. సర్పంచ్ బోడ మంజు రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వీధులను శుభ్రం చేశారు. అవసరమున్న చోటల్లా మట్టి తోలించి అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి ఒక్కరి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్తను వారే తొలగించుకోవాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్3 లో మరో ఉద్యోగం.

**ఉపాధ్యాయుడు నాగరాజును అభినందిస్తున్న తోటి ఉపాధ్యాయులు..**

తిరుమలాయపాలెం, మార్చి 11 (ప్రభాత వార్త) తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలో బోడ తండ ఎంపీపీఎస్ పాఠశాలలో సెకండరీ గ్రేట్ టీచర్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ త్రీ ఫలితాలలో పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్లో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ విభాగంలో ఎర్రమంజిల్ హైదరాబాద్ లో నాగరాజు పోస్టింగ్ పొందగా,బుధవారం ఎస్జీటీ విధుల నుండి రిలీవ్ అయి రేపు పంచాయతీరాజ్ ఆఫీస్ లో విధులలో హాజరు కానున్న సందర్భంగా గామ సర్పంచ్ బోడ మంజు రవి ఆధ్వర్యంలో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంఈఓ శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నవీన్, తోటి ఉపాధ్యాయులు సిఆర్పీలు పాల్గొన్నారు.



# డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల....**

**దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం..**

**వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు..**

**311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు..**

**101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు..**

**యుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులు..**

**దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం....**






**వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్ధిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు.

# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్‌లో ఖమ్మం విద్యార్థి ప్రతిభ

**స్టేట్ టాపర్‌గా నిలిచిన నల్లి స్నేహిత్**

**హైదరాబాద్‌లో అవార్డు అందజేత**

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి11(ప్రభాతవార్త)






ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబీఓ) నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థి నల్లి స్నేహిత్ స్టేట్ టాపర్‌గా నిలిచి ప్రతిభ చాటాడు. ఖమ్మంలోని ఎస్‌వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న స్నేహిత్ ఈ ఘనత సాధించాడు. గత నెలలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు అతడిని స్టేట్ టాపర్‌గా ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ కింగ్ కోటి లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐబీఓ చైర్మన్ రామకృష్ణ చేతుల మీదుగా స్నేహిత్ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు శివ బాలాజీతో పాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొని విజేతలకు అవార్డులు అందజేశారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి గత పది సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. స్టేట్ టాపర్‌గా అవార్డు అందుకున్న నల్లి స్నేహిత్‌ను ఎస్‌వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. స్నేహిత్ తండ్రి నల్లి శ్యాం ప్రసాద్ ఖమ్మం జిల్లాలో ప్రముఖ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లో వైద్య శిబిరాలు

## - వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత, ఆహార భద్రత అంశాలపై వైద్యురాలు ప్రియాంక సూచనలు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 11,ప్రభాతవార్త:






అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఆశ్రమ విద్యాలయాల్లో వసతి గృహాల్లో వైద్య శిబిరాలను ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బుధవారం నిర్వహించారు. వైద్యురాలు ప్రియాంక నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. వసతి గృహాల్లోని వంటశాలలను వైద్య బృందంతో వైద్యురాలు ప్రియాంక పరిశీలించి.వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.రక్తహీనత ఉన్న విద్యార్థిలను గుర్తించి. ఐరన్,ఫోలిక్యాసిడ్ మాత్రలు వేయించాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లలకు నిల్వ ఉన్న ఆహార పదార్థాలను పెట్టోద్దని.తాజాగా ఉండే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఆనారోగ్య పరిస్థితులు తలెత్తితే వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ బాలరాజు, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ చైతన్య, కేజీబివి ప్రత్యేక అధికారిణి శారదా, మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ప్రత్యేక అధికారి బురాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్తేర్ రాణి, హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి ,్ర, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, హెల్త్ అసిస్టెంట్లు రామదాసు, కోటేశ్వరరావు, జయలక్ష్మి ,్ర,సిహెచ్ఓ వాణి,ఎంఎల్హెచ్పి సోనియా,లావణ్య, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా అందజేత



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి ్ర లబ్ధిదారులకు బుధవారం భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేశారు దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొని చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా మండలంలోని 16 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1,00,116 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో డి.చంద్రశేఖర్

కల్లూరు, మార్చి 11,ప్రభాతవార్త:



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఎస్పి సమీపంలో గల ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్ లొ ఫుడ్ పాయిజన్ జరిగిన విషయం విధితమే. అప్పుడు నుండి దశలవారీగా మండల స్థాయి ఉద్యోగులు తనిఖీ చేయటం వలన పిల్లలు తినే ఆహార మెనూ మార్పులు జరుగుతు న్నాయని పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా హాస్టల్ లో పిల్లలను పరిశీలించుటకు కల్లూరు ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధతో హాస్టల్లో సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారుల ఇటువంటి నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని కె రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాల హెచ్ఎం భారతి పై చర్యలు తీసుకోవాలని ఇటీవల ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని తండ్రి ఐటిడిఏ డిడి కు బుధవారం ఫిర్యాదు చేశారు ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా లేదని అధికారులకు ఆ విద్యార్థి చెప్పిందని కక్షతో తన కూతురు పై వేధింపులకు పాఠశాల హెచ్ఎం గురి చేస్తుందని ఆ పిర్యాదులో పేర్కొన్నాడు

# మత్తు పదార్థాల వాడకంపై కలిగే నష్టాల గురించి నేడు అవగాహన

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్సాపురం, లక్ష్మీనగరం, పెద్దనల్లబెల్లి, సీతానగరం గ్రామాలలో గురువారం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. హైద్రాబాద్ నుంచి వచ్చే ఈగల్‌టీం ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ అవగాహన సదస్సులో మండల అధికారులు పాల్గొంటారని, దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య తెలిపారు. మండలంలో నిర్వహించే ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజలు, యువత హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.